జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :148 పేజీలు 8 వెల : 5 | మంగళవారం 10 మార్చి 2026








## శ్రీవారికి అపచారం చేస్తే
# ఊరుకునేది లేదు

**లడ్డూ కల్తీపై ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు**

**గతంలో జరిగిన పొరపాట్లు లేకుండా పట్టాదార్ పాస్ పుస్తకాలు**

**నంద్యాల జిల్లా పర్యటనలో సిఎం చంద్రబాబు**

**రికార్డులు తారుమారు చేయకుండా పకడ్బంధీగా పాస్‌పుస్తకాలు ఇస్తున్నామని, క్యూఆర్ కోడ్‌తో పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎవరు తప్పు చేసినా వెంటనే తెలుస్తుందన్నారు.**

నంద్యాల: శ్రీవారికి అపచారం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని, మతవిద్వేషాలను రెచ్చగొట్టాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు హెచ్చరించారు. లడ్డూ కల్తీపై ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సోమవారం డోన్ నియోజకవర్గంలోని కొత్తబురుజు గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటించారు. రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పాస్‌పుస్తకాలు, సర్వే రాళ్లపై జగన్ ఫొటోలు ఉండటం ఏంటి అని ప్రశ్నించారు. ఇదేంటని అడిగితే బాధితులపైనే కేసులు పెట్టారని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన తప్పులను సరిచేస్తున్నామని చెప్పారు. రికార్డులు తారుమారు చేయకుండా పకడ్బంధీగా పాస్‌పుస్తకాలు ఇస్తున్నామని, క్యూఆర్ కోడ్‌తో పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎవరు తప్పు చేసినా వెంటనే తెలుస్తుందన్నారు. ఒక్కపైసా కూడా అవినీతి లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత తమదని స్పష్టం చేశారు. సమస్యలన్నీ పరిష్కరించాకే కొత్త పాక్ బుక్స్ ఇస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని

మిగతా 2లో

## ఎఐ మీద కాదు
## ప్రజారోగ్యం మీద దృష్టి పెట్టండి

**పాలకల్తీ బాధితులను ఆస్పత్రిలో పరామర్శించిన షర్మిల**

ఏఐ మీద పెట్టే శ్రద్ధలో పావు వంతైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజారోగ్యం మీద పెట్టాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. జనాభా కనమని చెప్పడం కాదు. ఉన్న వాళ్లకు ప్రజారోగ్యంపై భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.



2లో..

## జగన్ ఐదేళ్ల పాలన
## చెత్త పాలన

**విమర్శలు గుప్పించిన మంత్రి నారాయణ**

మొత్తం చెత్తని క్లియర్ చేయమని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి నారాయణ అన్నారు. ఇప్పటికీ కోటీ 15లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశామని తెలిపారు.



2లో..



# మద్యం కేసులో ఇడి దూకుడు

## నిందితులకు నోటీసులు జారీ

అమరావతి: ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఈడీ దూకుడు పెంచింది. మద్యం కుంభకోణంలో నిందితులుగా ఉన్న ధనుంజయరెడ్డి, వెంకటేష్ నాయుడు, చాణక్యలకు ఈడీ నోటీసులు జారీ చేసింది. బ్యాంక్ స్టేట్‌మెంట్లు, పాన్ కార్డులు, కుటుంబ సభ్యుల ఆస్తుల వివరాలతో పాటు సంబంధిత డాక్యుమెంట్లను తీసుకురావాలని నోటీసుల్లో స్పష్టంగా పేర్కొంది. విచారణకు హాజరుకావాలని ఈడీ ఆదేశించింది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ మద్యం స్కామ్‌లో వేల కోట్ల రూపాయల కమిషన్లు, మనీలాండరింగ్ జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవలే రూ.441 కోట్లకు పైగా ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో సీఐడీం

సిట్ ఇచ్చిన రిపోర్టుల ఆధారంగా కీలక నిందితులకు సంబంధించిన ఆస్తులను భారీ ఎత్తున జప్తు చేసింది. ప్రధాన నిందితులుగా ఉన్న రాజ్ కసిరెడ్డి,

చాణక్య, వాసుదేవరెడ్డికి చెందిన రూ.441 కోట్ల ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది.



## సునీల్ నాయక్ ఈ నెల 12 వరకు విచారణకు హాజరు కావాల్సిందే: హైకోర్టు

విజయవాడ: ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఐపీఎస్ అధికారి ఎం.సునీల్‌నాయక్ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ అర్హతపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ నెల 12 వరకు సునీల్ నాయక్ విచారణకు హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది.

గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు సునీల్ నాయక్ విచారణ ఇవాళ్టితో ముగియనుంది. అయితే, దర్యాప్తు అధికారి విజ్ఞప్తి మేరకు విచారణను హైకోర్టు పొడిగించింది. మరోవైపు సునీల్ నాయక్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను కూడా 12కి వాయిదా వేసింది.



2లో..

# ప్రజాసేవలో ఎప్పుడూ పోలీసులే ముందు

**సాయం కోసం ప్రజలు పోలీసుల వైపే చూస్తారు**

**ప్రజలకు మీరున్నారనే ధైర్యం ఇందుకు కారణం**

**నేరాల తీరు మారి..సైబర్ క్రైమ్ పెరిగింది**

**నేరాల తీరుకు అనుగుణంగా పనితీరు మార్చుకోవాలి**

**పోలీస్ ఆఫీసర్స్ రీట్రీట్‌లో సిఎం రేవంత్ రెడ్డి**

2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని అన్నారు. దేశంలో ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారింది. ట్రాఫిక్ సమస్యలతో బెంగుళూరు నగరంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముంబై, చెన్నై నగరాలు వరదలతో సతమతమవుతున్నాయి.

## వెలుగుమట్ల బాధితులతో
# కవిత ధర్నా

**ఖమ్మం జడ్పీ కూడలిలో ఆందోళన**

**ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం**

**కవితను అరెస్ట్ చేసిన పోలీసులు**



2లో..



2లో..

## అత్యున్నతంగా యంగ్ ఇండియా
# స్పోర్ట్స్ యూనివర్సిటీ

- ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేలా ప్రణాళికలు
- ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ
- క్రీడాశాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

గచ్చిబౌలి ఔట్ డోర్ స్టేడియంను పునరుద్ధరించడం తో పాటు, స్టేడియం ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు, శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా నిర్మాణాలకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించారు.



# వ్యవసాయ రుణాలు కింద మొత్తం రూ.31,34,807

**లోక్‌సభలో కేంద్రమంత్రి వెల్లడి**

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా రైతులకు వ్యవసాయ రుణాలు కింద మొత్తం రూ.31,34,807 కోట్లు మంజూరు చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. సోమవారం లోక్‌సభలో డీఎంకే సభ్యుడు రాజు అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. పంట రుణాలు కింద రూ.16,34,219 కోట్లు.. టర్మ్ లోన్స్ కింద రూ.15,00,588 కోట్లు ఉన్నట్లు తెలిపారు. అలాగే పలు రాష్ట్రాలరైతుల అప్పుల భారాన్ని ఈ సందర్భంగా గణాంకాలతో సహా వెల్లడించారు. ఈ జాబితాలో తమిళనాడు అగ్రస్థానంలో నిలవగా.. తెలుగు రాష్ట్రాలు ఏపీ రెండు, తెలంగాణ ఏడో స్థానాల్లో ఉన్నాయి.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# శ్రీవారికి అపచారం చేస్తే ఊరుకునేది లేదు



సీఎం అన్నారు. గత ఐదేళ్లు దుర్మార్గ పాలన సాగిందని సీఎం విమర్శించారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారని సీఎం ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వం తిరుమల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం చేసిందని విమర్శించారు. సీబీఐ రిపోర్ట్ ఇచ్చినా లడ్డూ కల్తీపై తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తిరుమలపై దృష్టి పెట్టానని సీఎం తెలిపారు. కల్తీ మద్యంతో చాలా మంది చనిపోయేలా చేశారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. హంద్రీనీవాతో తాగునీరు, కుప్పానికి కూడా నీళ్లు ఇచ్చామని చెప్పారు. రాయలసీమలో ప్రతి ఎకరానికి నీళ్లు ఇవ్వాలనేది తన సంకల్పమని పేర్కొన్నారు. మాజీ మంత్రి వివేకాను దారుణంగా చంపారని.. నాన్న లేరు చిన్నాన్న కూడా లేరంటూ డ్రామాలు ఆడారని సీఎం విమర్శించారు. నారాసుర రక్తచరిత్ర అంటూ తన చేతిలో కత్తి పెట్టారని ఆరోపించారు. జగన్ మాటలు నమ్మి 2019లో తనకు ఓటు వేయలేదని చెప్పారు. తప్పును కప్పిపుచ్చుకోవడానికి ఎదురుదాడి చేస్తున్నారని ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేశారు.
డబ్బు మీద ఆశతో ఒక్కరి కంటే ఎక్కువ మందిని కనడం లేదని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మందిని కనాల్సిన అవసరం వచ్చిందని తెలిపారు. పెద్ద కుటుంబానికి ఎక్కువ సహాయం చేసేలా పథకాలు తీసుకొస్తామన్నారు. రైతే రాజు కావాలని.. రైతు అప్పులపాలు కావడానికి వీల్లేదన్నారు. దీపం పథకం ద్వారా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. గత పాలనకు ఈ పాలనకు తేడా ఏంటో ప్రజలే గమనించాలన్నారు. ఇప్పుడు రాష్ట్రానికి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్కొన్నారు. కాగా.. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హార్టికల్చర్ పంటల ఉత్పత్తుల స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఫ్రూట్ కవర్ల వాడకం వల్ల పండ్లకు మంచి ధర లభిస్తుందని హార్టికల్చర్ అధికారులు తెలిపారు. దీనిపై రైతులకు మరింత అవగాహన కల్పించాలని సీఎం అధికారులకు ఆదేశించారు. కవర్ తొడిగిన పండ్ల నాణ్యతను, కవర్ లేని పండ్ల నాణ్యతను సీఎం స్వయంగా పరిశీలించారు. జిల్లాలో మంచి రేట్లు రావడానికి వివిధ వెరైటీల పంటలను
ప్రోత్సహించాలని సూచించారు. భూగర్భ జలాల స్థాయిలు పెరిగేలా నీటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

# వెలుగుమట్ల బాధితులతో కవిత ధర్నా



ఖమ్మం: ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. సోమవారం ఖమ్మం నగరంలోని అంబేడ్కర్ భవనంలో వెలుగుమట్ల బాధితులను ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటివరకూ బాధితులకు ప్రభుత్వం అండగా లేదని విమర్శించారు. ప్రభుత్వం తరపున వారికి వైద్య సహాయం కూడా అందలేదన్నారు. అనంతరం ఖమ్మం జడ్పీ కూడలిలో కవిత ఆందోళనకు దిగారు. వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలంటూ ధర్నా నిర్వహించారు. బాధితులతో కలిసి జడ్పీ కూడలిలో రోడ్డుపై బైఠాయించారు. దీంతో ఇరువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. వెంటనే పోలీసులు అక్కడికి చేరుకొని సర్ది చెప్పడంతో ఆమె నిరసనను విరమించుకున్నారు. ఈ క్రమంలో ఖమ్మం జిల్లాలోని జడ్పీ సెంటర్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెలుగుమట్ల భూదాన్ యజ్ఞ బోర్డు భూముల నిర్వాసితులతో కలిసి ఆందోళనకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత దిగారు. ఈ క్రమంలో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కవితతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్, పలువురు ఆందోళనకారులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. ఖమ్మం నగరంలో వెలుగుమట్ల ప్రాంతానికి చెందిన భూదాన్ యజ్ఞ బోర్డు భూముల నిర్వాసితులతో కలిసి కవిత సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. అక్కడికి చేరుకున్న అనంతరం కవిత అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ ర్యాలీ అనంతరం నిర్వాసితులు ఖమ్మం జడ్పీ సెంటర్ వద్ద ఆందోళనకు దిగారు. తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు. ఆందోళనలో భాగంగా కొంతమంది నిర్వాసితులు రాస్తారోకో నిర్వహించి వాహనాలను అడ్డుకున్నారు. దీంతో జడ్పీ సెంటర్ పరిసరాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు భారీగా మోహరించారు. ఉద్రిక్త పరిస్థితులు తలెత్తడంతో పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్‌తో పాటు పలువురు నిర్వాసితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం కవితను నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆందోళనల నేపథ్యంలో ఖమ్మం జడ్పీ సెంటర్ పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకునేందుకు చర్యలు చేపట్టారు.

# అత్యున్నతంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ



హైదరాబాద్: అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. వర్సిటీ నిర్మాణాలకు సంబంధించిన పలు డిజైన్లను పరిశీలించారు. దీనికి సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని సదుపాయాలతో స్పోర్ట్స్ వర్సిటీ నిర్మాణాలు ఉండాలి. ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటేలా చర్యలు తీసుకోవాలి. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియాన్ని ఆధునికీకరించాలి. అదేవిధంగా గచ్చిబౌలి ఔట్‌డోర్ స్టేడియాన్ని పునరుద్ధరించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్రీడాశాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పనపై అధికారులతో చర్చించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పన, అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్చించారు. ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా రాష్ట్రంలో అన్ని సౌకర్యాలతోపాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలని సీఎం అన్నారు. గచ్చిబౌలి ఔట్ డోర్ స్టేడియంను పునరుద్ధరించడం తో పాటు, స్టేడియం ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు, శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా నిర్మాణాలకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించారు. డిజైన్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసారు. ఒలంపిక్స్, కామన్ వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా, ఒలంపిక్స్ లో తెలంగాణ క్రీడాకారుల సత్తా చాటడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్ నగర్ స్టేడియంలను భవిష్యత్ అవసరాలు, శిక్షణ, పోటీలకు అనుగుణంగా ఆధునీకరించాలని అధికారులను
ఆదేశించారు. మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేంనరేందర్ రెడ్డి, శాప్ చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన
కార్యదర్శి రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీలు శ్రీనివాస రాజు, శేషాద్రి, ఎండీ సోనీ బాలదేవి, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ జి. కిషోర్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎఐ మీద కాదు ప్రజారోగ్యం మీద దృష్టి పెట్టండి

**పాలకల్తీ బాధితులను ఆస్పత్రిలో పరామర్శించిన షర్మిల**

అమరావతి: కల్తీ పాలు తాగిన ఘటనలో చికిత్స పొందుతున్న బాధితులను సోమవారం రాజమండ్రి ఆసుపత్రిలో ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్యం గురించి తెలుసుకొని, బాధిత కుటుంబాలను ఓదర్చారు. ఈ ఘటనలో 11 మంది మరణించగా, ఇంకా 9 మంది ప్రాణాలతో కొట్టుమిట్టాడటం చూస్తే, రాష్ట్రంలో కనీసం స్వచ్ఛమైన పాలు కూడా అందించడంలో నిఘా పెట్టలేని ప్రభుత్వం ఉంటే ఎంత ఊడితే ఎంత అంటూ మండిపడ్డారు. ఏఐ మీద పెట్టే శ్రద్ధలో పావు వంతైనా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజారోగ్యం మీద పెట్టాలని సూచించారు. ఫుడ్ సేఫ్టీ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. జనాభా కనమని చెప్పడం కాదు. ఉన్న వాళ్లకు ప్రజారోగ్యంపై భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. రాజమండ్రి కల్తీ పాల ఘటనలో సంభవించిన 11 మరణాలు ప్రభుత్వం చేసిన హత్యలేనని ఆరోపించారు. చనిపోయిన కుటుంబాలకు 25 లక్షల పరిహారం ఇవ్వాలని, చికిత్స పొందుతున్న బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని ఆమె డిమాండ్ చేవారు. రాష్ట్రంలో పాలు కల్తీ, నెయ్యి కల్తీ, మద్యం కల్తీ, వాగ్దానాలు కల్తీ. మొత్తం పాలనే కల్తీ అని విమర్శించారు. 11 ఏళ్లుగా లైసెన్స్ లేకుండా వరలక్ష్మి డైరీ నడుస్తుంటే చర్యలేవి ? తనిఖీలు ఎక్కడ ? అంటూ ప్రశ్నించారు. ఈ ఘటన యాదృచ్ఛికం కాదు .. పూర్తి నిర్లక్ష్యమని అన్నారు. సైతాన్ సైన్యానికి ఆపద వస్తే తప్పా జగన్ మోహన్ రెడ్డి సైతం బయటకు రారని ఆరోపించారు.

# సొంత చెల్లెళ్ళకు న్యాయం చేయలేని వ్యక్తి

**ఆడవాళ్ల గురించి మాట్లాడితే విడ్డూరంగా ఉంది జగన్ తీరుపై మండిపడ్డ మంత్రి సవిత**

శ్రీసత్యసాయి: సొంత తల్లి, చెల్లికి, చిన్నాన్న కుమార్తెకు న్యాయం చేయని వ్యక్తి వైఎస్ జగన్ అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అభివర్ణించారు. ఇంట్లో వారిని బజారు పాలు చేశారంటూ జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై మంత్రి సవిత మరోసారి నిప్పులు చెరిగారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ.. వైఎస్ జగన్ మహిళల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిండు అసెంబ్లీలో తల్లి లాంటి నారా భువనేశ్వరిని అవమానించారంటూ మండిపడ్డారు. తాడేపల్లి, పులివెందులలో మహిళలపై జరిగిన అత్యాచారాలు, దారుణాలు అంతా చూశారన్నారు. మహిళా ద్రోహి సీఎం చంద్రబాబు అంటూ జగన్ మాట్లాడడం దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రశ్నిస్తే మహిళలపై కూడా కేసులు పెట్టారంటూ సీఎంగా జగన్ వ్యవహరించిన తీరును ఈ సందర్భంగా మంత్రి సవిత తూర్పారబట్టారు. హిందువులు, మహిళలు, బీసీల అభివృద్ధి అంటే సరిపోదంటూ జగన్‌కు చురకలంటించారు. మీ హయాంలో జరిగిన అరాచకాలపై నివేదిక తయారు చేసి గవర్నర్‌కు ఇప్పటికే అందజేశామన్నారు. ÷ూయలసీమ సాగునీటి గురించి మాట్లాడే నైతిక హక్కు వైసీపీ నేతలకు లేదని కుండ బద్దలు కొట్టారు. వారు రాయలసీమ ద్రోహులున్నారు. ఏ రోజు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డైవర్షన్ పాలిటిక్స్ కోసం వైసీపీ నాయకులు సభలు నిర్వహిస్తున్నారని విమర్శించారు. అయితే ప్రజలు, మహిళలు చాలా క్లారిటీగా ఉన్నారు. మహిళా సాధికారత గురించి ఆలోచించింది పూలే ఆ తర్వాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ అని మంత్రి సబితా తెలిపారు. ప్పుడు ఎన్టీఆర్ తర్వాత చంద్రబాబు మాత్రమే మహిళా సాధికారత కోసం పని చేస్తున్నారని స్పష్టం చేశారు. మహిళలకు అన్ని అంశాల్లో ప్రాధాన్యత కల్పించింది సీఎం చంద్రబాబేనని పేర్కొన్నారు. ప్రతి ఇంటా మహిళా ఎంటర్ ప్రెన్యూర్ రావాలన్నదే చంద్రబాబు లక్ష్యమని స్పష్టం చేశారు.

# తెలంగాణ నుంచి ఇద్దరు రాజ్యసభకు ఏకగ్రీవం

## ధృవీకరణ పత్రాలు అందచేత

హైదరాబాద్: తెలంగాణ నుంచి నామినేషన్ దాఖలు చేసిన ఇద్దరు అభ్యర్థులు రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డి సోమవారం ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ తరపున వేం నరేంద్ర రెడ్డి, అభిషేక్ మను సింఘ్వీలు రాజ్యసభకు ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. అందుకు సంబంధించిన పత్రాలను వీరికి అందజేసినట్లు తెలిపారు. అభిషేక్ మను సింఘ్వీ తరపున అడ్వకేట్ సుందర్ చౌహాన్ అందుకున్నారు. వేం నరేందర్ రెడ్డి అసెంబ్లీ కార్యాలయానికి వచ్చి ధృవీకరణ పత్రం స్వీకరించారు. రాజ్యసభలో పలువురి సభ్యుల పదవి కాలం ఏప్రిల్‌లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఇటీవల కేంద్ర ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. గురువారంతో నామినేషన్ల ప్రకియ ముగిసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ తరఫున తెలంగాణ నుంచి అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. తెలంగాణ అసెంబ్లీలో ఏర్పాటు చేసిన రాజ్యసభ ఎన్నికల కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు తమ నామినేషన్ పత్రాలు అందజేశారు.
కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఇక.. సాయి అనే వ్యక్తి సైతం ఈ రాజ్యసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అతడి అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకపోవడంతో.. శుక్రవారం ఆ నామినేషన్‌ను తిరస్కరించారు. అలాగే ఇతరులు ఎవ్వరూ నామినేషన్ల దాఖలు చేయలేదు. దీంతో కాంగ్రెస్ నుంచి నామినేషన్ల దాఖలు చేసిన అభిషేక్, వేం నరేందర్ రెడ్డి ఎన్నిక ఏకగ్రీవమైంది.

# ప్రజాసేవలో ఎప్పుడూ పోలీసులే ముందు

హైదరాబాద్:ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు చేస్తున్న కృషిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. మనం ఎక్కడున్నామోతెలిసుకోగలిగితే మనం ఎక్కడికి చేరుకోవాలో తెలుస్తుందన్నారు. తెలంగాణ పోలీస్ అకాడమిలో తెలంగాణ పోలీస్ ఆఫీసర్స్ రిట్రీట్-2026 కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ రిట్రీట్ కార్యక్రమం ద్వారా సమస్యలు, పరిష్కారాలపై విశ్లేషించుకున్నట్లు సిఎం తెలిపారు. ఛాలెంజ్ లు రెండు రకాలు.. ఒకటి టెక్నికల్ ఛాలెంజ్, రెండోది అడాప్టివ్ఛాలెంజ్ అన్నారు. రిసోర్సెస్, సమయాన్ని కేటాయిస్తే టెక్నికల్ ఛాలెంజ్ ను అధిగమించవచ్చన్నారు. కానీ అడాప్టివ్ఛాలెంజ్ విషయంలో ఎదురైన సమస్య లోతును అర్థంచేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలంటే శాంతిభద్రతలు అదుపులో ఉండాలన్నారు. రాష్ట్రంలో పాలసీ పెరాలసిస్ ఉండకూడదనే తెలంగాణ రైజింగ్ 2047 పాలసీ డాక్యుమెంట్ ను ఆవిష్కరించుకున్నామని తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడానికి ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న 2100కి.మీ ప్రాంతాన్ని కోర్ అర్బన్ రీజియన్ గా పరిగణించుకుంటున్నాం అని అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమిగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని అన్నారు.
దేశంలో ఢిల్లీ అత్యంత కాలుష్య నగరంగా మారింది. ట్రాఫిక్ సమస్యలతో బెంగుళూరు నగరంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముంబై, చెన్నై నగరాలు వరదలతో సతమతమవుతున్నాయి. అలాంటి మెట్రోపాలిటన్ నగరాల నుంచి మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఏ సమస్య వచ్చినా ప్రజలు మొట్టమొదట సహాయం కోసం ఎదురు చూసేది పోలీసుల కోసమేనని అన్నారు. ఒకప్పుడు తీవ్రవాదం ఒక సమస్యగా ఉండేది.. ఇందుకోసం ఆక్టోపస్, గ్రేహౌండ్స్ లాంటి వ్యవస్థలు తీసుకొచ్చారు. అవినీతిని నిరోధించేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. ఫిజికల్ క్రైమ్ నిరోధించేందుకు ఇప్పటి వరకు వ్యవస్థలను ఏర్పాటు చేసుకున్నాం. కానీ ఇప్పుడు నేర స్వరూపమే మారిపోయింది. సైబర్ క్రైమ్ పెరిగిపోతున్న ఈ రోజుల్లో మన సిస్టం ను అప్ గ్రేడ్ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సాంకేతిక నైపుణ్యం ఉన్న అధికారులను నియమించుకోవాల్సిన అవసరం ఉంది. ఉన్న సిబ్బంది, అధికారులను అప్ గ్రేడ్ చేసుకోకపోతే నేరాలను నిరోదించలేమని గుర్తు చేశారు.రిట్రీట్ కార్యక్రమం ద్వారా మీ సమస్యలను గుర్తించి విశ్లేషించుకున్నారు. సమస్య ఏమిటో గుర్తిస్తే 50 శాతం సమస్య పరిష్కారం అయినట్లే. సైబర్ క్రైమ్, నార్కోటిక్స్, రిక్రూట్ మెంట్, ఇతర అంశాలకు సంబంధించి వివిధ సమస్యల పరిష్కారానికి మీరు కొన్ని ప్రతిపాదనలు అందించారు. సమస్యల పరిష్కారానికి మీరు అందించిన ప్రతిపాదనలపై విశ్లేషించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక అధికారుల కమిటీ ఏర్పాటు చేస్తాం.. మీ ప్రతిపాదనలపై కమిటీలో విశ్లేషించి చట్టం రూపంలో మా ముందుకు తీసుకురండి. సాధ్యాసాధ్యాలను పరిశీలించి ప్రభుత్వం దానిపై నిర్ణయం తీసుకుంటుంది. పోలీస్ శాఖలో సిబ్బంది రేషనలైజేషన్ చేసుకుని జనాభా ప్రాతిపదికన పోలిసింగ్ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. పోలీస్ శాఖలోని వివిధ విభాగాల మధ్య సమన్వయ లోపం లేకుండా చూసుకోవాలి. పోలీస్ శాఖలో ఉద్యోగులు ఆటో మోడ్ కు వెళితే సమాజానికి అత్యంత ప్రమాదకరం. ఇతర శాఖల్లా పోలీస్ శాఖలో ఆటో మోడ్.. ఆటో ప్రమోషన్ ఉండదు. పోలీస్ శాఖ ఎప్పటికప్పుడు అప్ గ్రేడ్ అవ్వాల్సిందేనని అన్నారు.అవసరమైన నిధులు ఇచ్చేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంది. మీ పనితీరు ఆధారంగానే పోస్టింగులు ఉంటాయి. ప్రతీ ఏటా డిసెంబరులో రిట్రీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసునేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. బడ్జెట్ ప్రవేశపెట్టకముందే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకుంటే అవసరమైన నిధులను బడ్జెట్ లో కేటాయించుకోవచ్చని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమానికి వచ్చిన సిఎంకు పోలీస్ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.

# దస్త్రాల దోషులకు బెయిల్ నిరాకరణ

న్యూఢిల్లీ, అన్నమయ్య జిల్లా మదనపల్లెలో రెవెన్యూ దస్త్రాల దహనం కేసులో ఇద్దరు నిందితులకు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో ఏ3గా ఉన్న మాధవరెడ్డి, ఏ4గా ఉన్న మునిరత్నానికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం కోర్టు నిరాకరించింది. దర్యాప్తు పురోగతికి తాము అడ్డురాలేమని జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. నిందితుల్లో ఒకరు మాజీ మంత్రి పెద్దిరెడ్డి మాజీ పీఏ కాగా, మరొకరు ప్రధాన అనుచరుడిగా ఉన్నారు.

# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఘనంగా వీడ్కోలు

హైదరాబాద్: మహారాష్ట్ర గవర్నర్ గా బదిలీపై వెళ్తున్న సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఘనంగా వీడ్కోలు పలికింది. బేగంపేట ఎయిర్ పోర్ట్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాను అందజేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారితో కరచాలనం చేసి ఆత్మీయంగా పలకరించారు.

# ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్‌గా సంతోష్

హైదరాబాద్:గిరిజన సంక్షేమశాఖ నూతన సంచాలకులుగా సంతోష్ బి.ఎం బాధ్యతలు సవీకరించారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో సోమవారం సంతోష్ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా విభాగాల అధికారులు, సిబ్బందితో వారి వారి విధులు, పనులను గూర్చి సమీక్ష చేశారు. చేయవలసిన పనులను గూర్చి తనకు విభాగాల వారీగా తెలియజేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ-ఫైల్స్ పెట్టడం కూడా ప్రారంభించాలన్నారు. విభాగాలవారీగా అధికారులు తమ విధులు, బాధ్యతల గురించి తనకు వివరాలు ఇవ్వాలని, ఆ మేరకు పనులు చేసుకుంటూ వెళ్తామని అన్నారు. గిరిజన సంక్షేమ పథకాలు అన్ని కూడా అడవులలో చివరి మజిలీలో ఉన్న చివరి గిరిజనులకు కూడా చేరేటట్లు ప్రణాళికలు రచించాలని, ప్రత్యేకించి గిరిజనుల ఆరోగ్యం, విద్యావకాశాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గిరిజన సంక్షేమం మీద పూర్తి అవగాహన ఏర్పరచుకుని వారం రోజులలో గిరిజన ప్రాంతాలలో పర్యటించి గిరిజన సమస్యలను, సంక్షేమ అవసరాలను తెలుసుకుని తదనుగుణంగా చర్యలు ÷ఖసుకుంటానని అన్నారు. ఈ సందర్భంగా సంతోష్ బి.ఎం. కి గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు విట్టా సర్వేశ్వర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ బాలు,
గిరిజన పరిశోధన సంస్థ సంచాలకులు డా. వి. సముజ్వల, జీసీసీ జీఎం ప్రతాప్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్లు పోచం, శ్రీమతి సంధ్యారాణి తదితర అధికారులు పూల మొక్కలు ఇచ్చి ఆహ్వానించారు. గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సచివాలయానికి వెళ్ళి సంక్షేమ శాఖల స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సబ్యసాచి ఘోష్ గారికి పూల మొక్క ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు.

# సిలిండర్ బుకింగ్‌లో కీలక మార్పులు

**రెండో సిలిండర్ బుకింగ్ గడువు 25 రోజులకు పెంపు**

న్యూఢిల్లీ: దేశీయ గ్యాస్ సిలిండర్ల బుకింగ్‌కు సంబంధించి నిబంధనల్లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. ఒక సిలెండర్ డెలివరీ తర్వాత మరొక సిలిండర్ బుక్ చేయడడానికి కనీస గడువును 21 రోజుల నుంచి 25 రోజులకు కేంద్రం పెంచినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సిలిండర్లు నిల్వచేసుకోవడం, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించేందుకు కేంద్రం తాజా నిర్ణయం తీసుకున్నట్టు చెబుతున్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వలన కలిగే ఇంధన సరఫరా అంతరాయాలను అధిగమించేందుకు కేంద్రం తాజా చర్యలు చేపట్టింది. చమురు రి÷నైరీలకు ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచాలని, వాణిజ్య అవరసరాల కంటే గృహ అవసరాలకే అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది.
÷ూగా, ఇంతకుముందు 55 రోజులకు సిలిండర్లు బుకింగ్ చేసుకునే వారు ఇప్పుడు 15 రోజుల్లోనే సిలెండర్లు బుక్ చేసుకుంటున్న సందర్భాలు చోటుచేసుకుంటున్నాయని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కేంద్రం సైతం ఎల్జీపీ భాగస్వాముల కోసం ప్రయత్నాలు చేస్తోందని,
అల్జీరియా, ఆస్ట్రేలియా, కెనడా, నార్వే దేశాలు ఇండియాకు ఎల్పీజీ అమ్మేందుకు సంప్రదింపులు సాగిసున్నాయని ఆ వర్గాలు చెప్పాయి. క్రూడాయిల్ బ్యారెల్ ధర 130 డాలర్లు దాటనంత వరకూ పెట్రోల్, డీజిల్ ధరలు పెరగకపోవచ్చని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత్ వద్ద తగినన్ని
ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొన్నాయి. క్రూడ్ ఆయిల్ బ్యారల్ ధర 100 డాలర్లు దాటకపోవచ్చని అంచనా వేస్తున్నామని, దేశంలోని ఏ ఒక్క పెట్రోల్ బంక్‌లోనూ పెట్రోల్, డీజిల్ కొరత ఉండదని ఆ వర్గాలు చెప్పాయి. ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్ నిల్వలు కూడా తగినంత ఉన్నాయని, ఏటీఎఫ్ ఉత్పత్తి, ఎగుమతిదారుగా ఇండియా ఉన్నందున ఏటీఎఫ్ గురించి ఆందోళన అవసరం లేదని కూడా తెలిపాయి.

# జగన్ ఐదేళ్ల పాలన చెత్త పాలన



నెల్లూరు: వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ప్రభుత్వం చెత్త ప్రభుత్వమని ఎద్దేవా చేశారు. వైసీపీ హయాంలోని ఐదేళ్లపాటు చెత్తపాలన సాగించారని సెటైర్లు గుప్పించారు. సోమవారంనెల్లూరు జిల్లాలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఏపీలో కోటి 53లక్షల టన్నుల చెత్త నిల్వలు పేరుకుపోయాయని అన్నారు. మొత్తం చెత్తని క్లియర్ చేయమని సీఎం చంద్రబాబు ఆదేశించారని మంత్రి నారాయణ అన్నారు. ఇప్పటికీ కోటీ 15లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశామని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 10 వేస్ట్ ఎనర్జీ పవర్ ఎ÷-లాంట్లు మొదలుపెట్టామని.. వాటిలో రెండు పూర్తి చేశామని స్పష్టం చేశారు. జగన్ హయాంలో మిగిలిన వాటిని పూర్తిచేసి ఉంటే, ఈ పరిస్థితి ఉండేది కాదని చెప్పుకొచ్చారు. ఏపీలోని ప్రధాన నగరాల్లో పీపీపీ పద్ధతిలో వేస్ట్ ఎనర్జీ పవర్ ఎ÷-లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.



**డోన్ నియోజకవర్గం, కొత్తబురుజులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి హెలీప్యాడ్ వద్ద స్వాగతం పలికిన మంత్రులు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, అధికారులు.**














# డోన్ నియోజకవర్గం, కొత్త బురుజులో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.


















**నంద్యాల జిల్లా**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...గత ప్రభుత్వం వల్ల రెవెన్యూ శాఖను అస్తవ్యస్తం చేసేసింది.డోన్ లో మంత్రిగా ఉన్న వ్యక్తి ఒక సాధారణ రైతు భూమిని తన అనుచరులకు కట్టబెట్టేశారు.గత ప్రభుత్వం 1.95 కోట్ల ఎకరాలను 22ఏలో పెట్టారు. ప్రైవేట్ భూముల్ని ఇష్టానుసారంగా చేశారు.అడిగిన భూమి ఇవ్వకపోతే వాటిని 22ఏలో పెట్టేసేలా గత ప్రభుత్వం వ్యవహరించింది.ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తెచ్చి ప్రైవేట్ భూములపై అజమాయిషీని సొంత వాళ్లకు కట్టబెట్టాలని చూశారు. అప్పీల్ కు వెళ్లడానికి వీలు లేకుండా చేయాలని చూశారు ఇదే జిల్లాలో పాణ్యం నియోజకవర్గంలో పట్టాదారు పుస్తకాన్ని కాల్చి ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేస్తామని హామీ ఇచ్చాను.అధికారంలోకి రాగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేశాం. భూ రికార్డుల్లో తప్పులను సరిదిద్దుతున్నాం.వారసత్వంగా వచ్చిన భూములు, సొంత శ్రమతో కొనుగోలు చేసిన భూములకు చెందిన పుస్తకాలపై ఫోటోలు వేసుకున్నారు.ఫోటోల పిచ్చితో జీవితాలతో ఆడుకునే పరిస్థితికి వచ్చారు. సర్వే రాళ్లపైనా ఫోటోలు ముద్రించుకున్నారు... రూ.750 కోట్లు ఫోటోలకు ఖర్చు చేశారు.
నేను ఎక్కడెళ్లినా భూ సమస్యలపై కట్టకట్టలు అర్జీలు వచ్చాయి.
వాళ్లు చేసిన ఒక దుర్మార్గాన్ని సరిదిద్దడానికి 20 నెలలు పట్టింది.
రైతుల సమక్షంలోనే భూ కొలతలు తీసుకుని రైతుల ఆమోదంతో భూ వివరాలతో పుస్తకాలు ఇస్తున్నాం భూ రికార్డులు తారుమారు చేయకుండా పక్కాగా పట్టా ఇస్తున్నాం. క్యూఆర్ కోడ్ విధానం తీసుకొచ్చాం. ఎవరు రికార్డులు తారుమారు చేసినా తెలిసిపోతుంది.
ఎమ్మార్వో, వీఆర్వోలు తప్పు చేసినా బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా తెలిసిపోతుంది మేం ఇచ్చిన పట్టాదార్ పుస్తకాలను ట్యాంపర్ చేయలేరు.రూపాయి అవినీతి లేకుండా కొత్త పట్టాదార్ పాసు పుస్తకాలు ఇస్తున్నాం. ఎవరూ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత నాది. 16,816 గ్రామాలున్నాయి. 6,860 గ్రామాల్లో సర్వే గత ప్రభుత్వంలో చేశారు. తప్పుల తడకతో 19.93 లక్షల పుస్తకాలు ఇచ్చారు. రికార్డులు తారుమారు చేసి ఇచ్చారు. అవన్నీ పక్కనపెట్టేసి మళ్లీ కొత్తగా రైతులకు పుస్తకాలు అందిస్తున్నాం. గత పాలకులు చేసిన తప్పును సరిదిద్దుతూ ప్రభుత్వమే ఉచితంగా పట్టాలు ఇస్తోంది.
రిజిస్ట్రేషన్ విధానం కూడా సులభతరం చేస్తున్నాం. గత మూడు పార్టీలు కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేశాం.రాష్ట్రానికి పూర్వవైభవాన్ని తీసుకొస్తామన్న మా మాటను నమ్మి అధికారం ఇచ్చారు. నంద్యాల జిల్లాలో పార్లమెంట్ సహా 8 మందిని గెలిపించారు. సీమలో 7 సీట్లు తప్ప అన్నింటా కూటమి అభ్యర్థులను గెలిపించారు.ప్రజాహితం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోంది.గత ప్రభుత్వంలో అన్నీ కుంభకోణాలు, వివాదాలే.30 వేల మంది కల్తీ మద్యం తాగి గత ప్రభుత్వంలో చనిపోయారు.
ఎక్సైజ్ శాఖలో నెలకు రూ.100 కోట్లు అవినీతి చేశారు.
పేదల ఆరోగ్యాని కంటే వారికి డబ్బులే ముఖ్యం.
ప్రజల జీవితాలు, ఆరోగ్యంతో ఆడుకున్నారు
తిరుమల లడ్డూలో వాడే నెయ్యిని కూడా కల్తీ చేశారు.
సీమలో ముఠా నాయకులు ఉండేవారు.ఎన్నికల సమయంలో డబ్బుల ప్రజాస్వామ్యంలో ఇలాంటి దౌర్భగ్యాలు ఉండకూడదని... ఈ ప్రాంతంలో ముఠా తగాదాలను తుదముట్టించాం.ముఠాలు వద్దు గ్రామాల్లో ప్రశాంతతే ముద్దు అని చెప్పి వైరం ఉన్న నేతలను కలిపాను.గతాన్ని గుర్తు పెట్టుకుంటేనే భవిష్యత్ బాగుంటుంది.డోన్ నియోజకవర్గంలో 30 చెరువులకు హంద్రీనీవా ద్వారా నీళ్లు ఇచ్చాం.హంద్రీనీవాను ప్రారంభించింది ఎన్టీఆర్. సీ వ ం లో హంద్రీనీవా, నగరి గాలేరు, ఎస్ఆర్బీసీ, తెలుగు గంగకు ఎన్టీఆర్ శ్రీకారం చుడితే... వీటిని పూర్తి చేసే అదృష్టం నాకు దక్కింది. భగీరథుని స్పూర్తితో సీమలో ప్రతీ ఎకరాకు నీళ్లివ్వాలనేది నా సంకల్పం.అన్నీ రిజర్వాయర్లలో నీరు ఉండాలి.. పొలాలన్నీ పచ్చగా ఉండాలి. సీమను ఉద్యాన వనంగా చేస్తాం.రాయలసీమ ఉత్పత్తులను దేశ స్థాయికి పంపి, మెరుగైన వెరైటీస్ ఇక్కడికి తీసుకొస్తాం.

**డోన్ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగం...**

మామిడికి రేటు తగ్గితే కేజీకి రూ.4లు సబ్సీడీ ఇచ్చాను.50 శాతం మామిడి పండ్లకు తొడిగే కవరుకు సబ్సీడీ ఇస్తున్నాం.కవరు తొడిగిన పండ్లకు రూ.40 వేల దాకా వస్తున్నాయి. ఇంటర్నేషనల్ మార్కెట్లో టన్నుకు రూ.1.70 లక్షలు వస్తున్నాయి. సీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తాం. కేంద్రం రూ.30 వేల కోట్లు పూర్వోదయ పథకం కింద ఇస్తుంది. తిరుమల లడ్డూ కల్తీ, మద్యం అవినీతి, భూ దోపిడీ వంటి వాటిపై ప్రక్షాళన చేస్తున్నాం... వాటిపైనా తప్పుడు ప్రచారం చేస్తున్నారు లడ్డూ విషయంలో సీబీఐ ఇచ్చిన రిపోర్టుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వేంకటేశ్వరస్వామికి అపవిత్రం చేస్తే నేను ఉపేక్షించను... ఎవరు చేసినా ఒప్పుకోను. వివేకా నందరెడ్డిని హత్య చేసి నా చేతిలోనే కత్తిపెట్టి నారాసుర రక్త చరిత్ర అని రాశారు. నేరాలు ఘోరాలు చేశారు. జగన్ చేసిన అన్యాయాన్ని ఆయన సోదరి సునీత తెలుసుకున్నారు. తి ర ు వు ల లడ్డుపైనా రాజకీయం చేసి తప్పును కప్పి పుచ్చుకునేందుకు ఎదురుదాడి చేస్తున్నారు. నేను కష్టపడేది పేదల కోసమే. పేదలకు అండగా ఉంటా.

**రైతుల సమక్షంలో భూ కొలతలు తీసుకుని పారదర్శకంగా పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ**

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేసి భూ రికార్డుల్లో తప్పులు సరిదిద్దుతున్నాంక్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భూ రికార్డులకు భద్రతరూపాయి అవినీతి లేకుండా రైతులకు ఉచితంగా పట్టాదారు పాసుపుస్తకాలు రాయలసీమలో ప్రతి ఎకరాకు నీరు అందించడమే లక్ష్యం - రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుడోన్/నంద్యాల, మార్చి 09:-డోన్ నియోజకవర్గంలోని కొత్త బురుజు గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో రెవెన్యూ శాఖను పూర్తిగా అస్తవ్యస్తం చేశారని విమర్శించారు. ప్రైవేట్ భూములను కూడా 22ఏ కింద నమోదు చేసి రైతులను ఇబ్బందులకు గురిచేసారని పేర్కొన్నారు. అడిగిన భూమి ఇవ్వకపోతే ఆ భూములను 22ఏలో పెట్టే విధంగా గత ప్రభుత్వం వ్యవహరించిందని అన్నారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకువచ్చి ప్రైవేట్ భూములపై అజమాయిషీని కొందరి చేతుల్లో పెట్టేందుకు ప్రయత్నించారని, అప్పీల్‌కు వెళ్లే అవకాశాన్ని కూడా లేకుండా చేయాలనుకున్నారని తెలిపారు. పాణ్యం నియోజకవర్గంలో పట్టాదారు పుస్తకాన్ని కాల్చి ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేస్తామని హామీ ఇచ్చానని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ చట్టాన్ని రద్దు చేసి భూ రికార్డుల్లో ఉన్న తప్పులను సరిదిద్దే చర్యలు చేపట్టామని ముఖ్యమంత్రి వివరించారు. రైతుల భూములు వారసత్వంగా వచ్చినవైనా, స్వయంగా కష్టపడి కొనుగోలు చేసినవైనా వాటికి సంబంధించిన పుస్తకాలపై ఫోటోలు ముద్రించడం వంటి చర్యలు తీసుకోవడం అనవసరమని అన్నారు. ఫోటోల ముద్రణ కోసం సర్వే రాళ్లపై కూడా ముద్రించి సుమారు రూ.750 కోట్లు ఖర్చు చేశారని విమర్శించారు. తాను రాష్ట్రవ్యాప్తంగా పర్యటించినప్పుడు భూ సమస్యలపై వేలాది అర్జీలు వచ్చాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను సరిదిద్దేందుకు దాదాపు 20 నెలలు పట్టిందని తెలిపారు. ప్రస్తుతం రైతుల సమక్షంలోనే భూ కొలతలు తీసుకుని, వారి ఆమోదంతో భూ వివరాలు నమోదు చేసి కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను అందిస్తున్నామని చెప్పారు. భూ రికార్డులను ఎవరూ తారుమారు చేయకుండా ఉండేందుకు క్యూఆర్ కోడ్ విధానం అమలు చేస్తున్నామని, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా అధికారులు తప్పు చేసినా గుర్తించే విధంగా వ్యవస్థను బలోపేతం చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న కొత్త పట్టాదారు పుస్తకాలను ఎవరూ ట్యాంపర్ చేయలేరని స్పష్టం చేశారు.
రూపాయి అవినీతి లేకుండా రైతులకు ఉచితంగా పట్టాదారు పాసు పుస్తకాలను అందిస్తున్నామని, ఎవరూ ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 16,816 గ్రామాలు ఉండగా గత ప్రభుత్వంలో 6,860 గ్రామాల్లో సర్వే నిర్వహించి, అనేక తప్పులతో 19.93 లక్షల పాసు పుస్తకాలు ఇచ్చారని అన్నారు. ఆ రికార్డుల్లో జరిగిన తప్పులను సరిచేసి మళ్లీ కొత్తగా రైతులకు పుస్తకాలు అందిస్తున్నామని వివరించారు. రిజిస్ట్రేషన్ విధానాన్ని కూడా సులభతరం చేస్తున్నామని చెప్పారు.

రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకురావాలని ప్రజలు విశ్వసించి అధికారం ఇచ్చారని పేర్కొన్నారు. నంద్యాల జిల్లాలో పార్లమెంట్ స్థానం సహా ఎనిమిది స్థానాలను కూటమి అభ్యర్థులు గెలిచారని గుర్తు చేశారు. ప్రజాహితం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. గత ప్రభుత్వంలో అనేక కుంభకోణాలు, వివాదాలు చోటుచేసుకున్నాయని ఆరోపించారు. కల్తీ మద్యం కారణంగా వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని, ఎక్సైజ్ శాఖలో నెలకు వంద కోట్ల రూపాయల వరకు అవినీతి జరిగిందని విమర్శించారు. ప్రజల ఆరోగ్యం కంటే డబ్బులకే ప్రాధాన్యం ఇచ్చారని, తిరుమల లడ్డూలో ఉపయోగించే నెయ్యి కూడా కల్తీ చేశారని ఆరోపించారు. రాయలసీమ ప్రాంతంలో ఒకప్పుడు ముఠా తగాదాలు తీవ్రంగా ఉండేవని, ఎన్నికల సమయంలో డబ్బుల కంటే బాంబులు అడిగే పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. అలాంటి పరిస్థితులు ప్రజాస్వామ్యంలో ఉండకూడదని భావించి ఈ ప్రాంతంలో ముఠా తగాదాలను పూర్తిగా అరికట్టామని చెప్పారు. గ్రామాల్లో ప్రశాంతత నెలకొల్పేందుకు పరస్పర విభేదాలు ఉన్న నేతలను కూడా కలిపామని తెలిపారు.

**డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.**

..ఎన్నికల ముందు ప్రజలు ఒక ముఖ్యమైన ఫిర్యాదు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి ఫోటోలు పట్టాదారు పాస్‌బుక్‌లపై ఉండడం వల్ల తమకు అసౌకర్యంగా ఉందని ప్రజలు తెలియజేశారని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఫోటోలను తొలగించి, రాజముద్రతో కొత్త పాస్‌బుక్‌లు అందజేస్తామని అప్పట్లో హామీ ఇచ్చామని, ఇప్పుడు ఆ హామీని ప్రభుత్వం నెరవేర్చిందని ఆయన పేర్కొన్నారు. నంద్యాల ప్రాంతంలో చాలా కాలంగా సాగునీరు మరియు తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. వర్షాలు కురిసినప్పుడే పంటలు పండే పరిస్థితి ఉండేదని, అయితే ఇటీవల ముఖ్యమంత్రి గారు మరియు లోకేష్ గారు తీసుకున్న నిర్ణయాల వల్ల పరిస్థితి కొంత మెరుగుపడిందని అన్నారు.
అలాగే బుడగజంగాల సమస్యను కూడా పరిష్కరించాలని ముఖ్యమంత్రిని కోరారు. గుండ్రేవుల వద్ద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం జరిగితే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అభిప్రాయపడ్డారు.

**ఈ ప్రాంతానికి పరిశ్రమలు వస్తే స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.**

అదేవిధంగా రహదారి అభివృద్ధి కూడా అత్యంత అవసరమని పేర్కొన్నారు. నంద్యాల నుండి కోయిలకుంట్ల వరకు ఫోర్-లేన్ రహదారి నిర్మాణం చేయడంతో పాటు మరికొన్ని బైపాస్ రహదారులను కూడా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇక్కడ మైనింగ్ కార్యకలాపాలు ఎక్కువగా జరుగుతున్నందున విద్యా పరంగా ఒక మైనింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కూడా ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో ముఖ్యమంత్రి గారు వాల్మీకీ సమాజానికి ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. రేషన్ డిపోల సమస్యలను పరిష్కరించడం, చెక్ డ్యామ్ల నిర్మాణం చేపట్టడం వంటి చర్యలు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని అన్నారు. ముఖ్యంగా రైతుల కష్టాలు తీరాలంటే సాగునీటి సౌకర్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనలు మరియు స్థానిక సమస్యలన్నిటినీ పరిశీలించి నంద్యాల ప్రాంత అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

**నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ,**

నంద్యాల జిల్లాకు 128 కిలోమీటర్ల దూరంలో, డోన్ మండల కేంద్రానికి 29 కిలోమీటర్ల దూరంలో ఉన్న నంద్యాల మండలంలోని చిట్టచివరి గ్రామమైన కొత్తబురుజుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రావడం ఆనందకరమని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరఫున ముఖ్యమంత్రికి హృదయపూర్వక స్వాగతం పలికారు. డోన్ మండలం సముద్ర మట్టానికి సుమారు 500 నుంచి 600 మీటర్ల ఎత్తులో ఉండటంతో పాటు ఇక్కడి భూభాగం ఎక్కువగా రాతి నేల (రాకీ టెర్రెయిన్)గా ఉందన్నారు. ఈ కారణంగా రైతులు ప్రధానంగా వర్షాధార పంటలు సాగు చేయడం తో పాటు బోరు బావుల ద్వారా వ్యవసాయం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడి రైతులు కష్టపడి పని చేసే మనస్తత్వం కలవారని, సాగులో కొత్త మెళకువలను తెలుసుకుంటూ ఆధునిక పద్ధతులను అనుసరిస్తున్నారని తెలిపారు.నీటిని పొదుపుగా వినియోగిస్తూ ఎగుమతి నాణ్యత కలిగిన పంటలను పండిస్తున్న రైతులు నంద్యాల జిల్లా స్థూల దేశీయోత్పత్తి (+ణూ)లో కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా డోన్ నియోజకవర్గం నుంచే జిల్లాకు అత్యధిక గ్రాస్ వాల్యూ యాడెడ్ (+వాూ) లభిస్తున్నట్లు వివరించారు. ఈ ప్రాంతంలో నీటి ఎద్దడిని తగ్గించేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. తవ్విన బావులు, చెక్ వాల్స్, చెక్ డ్యామ్స్, పొలాల్లో తవ్విన గుంతలు (డగౌట్ పాండ్స్), రాతి కట్టడాలు (రాక్ ఫిల్డ్ డ్యామ్స్), కాంటూర్ ట్రెంచెస్ వంటి నిర్మాణాలు కలిపి ఇప్పటివరకు 1,714 నిర్మాణాలు పూర్తి చేశామని చెప్పారు. అదనంగా మరో 651 నిర్మాణాలకు చర్యలు చేపట్టి భూగర్భ జలాల స్థాయిని పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చెప్పే “మన నీరు -- మన సంపద” అనే నినాదాన్ని కార్యరూపం దాల్చే దిశగా రైతులకు నీటి వనరులను అందించేందుకు సమన్వయంతో పనిచేస్తున్నామని పేర్కొన్నారు.జిల్లాలో, ముఖ్యంగా ఈ ప్రాంతంలో గాలి వేగం ఒక ప్రధాన అనుకూల అంశమని కలెక్టర్ తెలిపారు. ఇక్కడ సెకనుకు సుమారు 9 మీటర్ల గాలి వేగం ఉండటంతో విండ్ పవర్ ప్రాజెక్టులకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని చెప్పారు.

ఉదయం న్యూస్



## ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని



జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి ముందు జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమాన్ని జిల్లాల్లో ప్రభావవంతంగా అమలు చేయాలని అన్నారు. ముఖ్యంగా జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ శాఖల వారీగా నిర్దేశించిన కార్యక్రమాలను ప్రతిరోజు జిల్లాస్థాయి నుండి గ్రామాల స్థాయి వరకు నిర్వహించి ఆయా కార్యక్రమాల వివరాలను ఫోటోలతో సహా ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. ఈనెల 6 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న పరిశుభ్రత మరియు ఫైళ్ళ పరిష్కారం కార్యక్రమాన్ని అన్ని శాఖలలో నిర్వహించి కార్యాలయాలను శుభ్రంగా చేయడంతో పాటు పెండింగ్ ఫైళ్లను పరిష్కరించాలని అన్నారు. మున్సిపాలిటీలు మరియు గ్రామాలలో అన్ని వీధులు శుభ్రమయ్యేలా పరిశుద్ధ కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలని, అన్ని సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూల్స్, ఇతర విద్యాసంస్థలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి శుభ్రం చేయాలని అన్నారు. రవాణా శాఖ వారు జిల్లాలోని వాహనాల డ్రైవర్లకు వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెసిడెన్షియల్ విద్యాలయాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగు వైద్య సేవలు అందించాలని అన్నారు. త్రాగునీరు సమస్య తలెత్తకుండా గ్రామాలలో మరియు మున్సిపాలిటీలలో తగు ఏర్పాట్లు చేయాలని, గృహ అవసరాలకు మరియు వ్యవసాయ అవసరాలకు సరఫరా చేస్తున్న విద్యుత్ స్తంభాలు మరియు విద్యుత్ వైర్లను సరిచేయాలని అన్నారు. మున్సిపాలిటీలు మరియు జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. 14 నుండి 15 సంవత్సరాలలోపు పిల్లలకు సిద్దిపేట గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రితో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సిహెచ్సి లలో హెచ్పీవీ వ్యాక్సినేషన్ చేయించాలని అన్నారు. 12వ తేదీన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంపై మున్సిపల్ కమిషనర్లు, వార్డు కౌన్సిలర్లు మరియు సర్పంచ్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ అబ్దుల్ హమీద్, జిల్లా రెవెన్యూ ఆఫీసర్ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య రాకుండా కలిసికట్టుగా కృషి చేద్దాం:



చిగురుమామిడి ప్రతినిధి, ఉదయం న్యూస్

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంలో నంబర్ వన్ గా నిలవాలిప్రభుత్వం గొప్ప అవకాశం కల్పించింది.గ్రామాల స్వరూపాన్ని మారుద్దాంఇందిరమ్మ ఇళ్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలిప్రత్యేక లక్ష్యంతో ముందుకు సాగాలి.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలిపిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపని గ్రామాలకు ఎంత పెద్ద పనైనా చేసి పెడతాప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి.ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయండి.రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండలాల స్థాయి సమావేశాల్లో మంత్రి అధికారులకు ఆదేశాలు..చిగురుమామిడి సైదాపూర్ మండలాల్లో సమావేశాలు: ప్రగతి ప్రణాళికను సమిష్టి కృషితో సక్సెస్ చేస్తాంగ్రామాల్లో సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి.

ఈ కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా పాల్గొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలులో చిగురుమామిడి సైదాపూర్ మండలాలను నంబర్ వన్గా నిలపాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కడా తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి సైదాపూర్ మండలాల్లో జరిగిన సన్నాహక సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో జిల్లా మండల స్థాయి అధికారులు ఆయా మండలాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గొప్ప కార్యక్రమం అని దీంతో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు మండల జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. వేవంతంగా పనులు పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. గ్రామాల్లో పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపని గ్రామాల్లో ఎంత పెద్ద పనైనా చేసి పెడతానని హామీ ఇచ్చారు.

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూడా అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి వ్యక్తికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాలు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయని పేర్కొన్నారు. గ్రామాల్లో విద్య వైద్యము ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తోపాటు తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలనీ ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు.

చిగురుమామిడి లో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ. అధికారుల మందిరము సమిష్టిగా కృషి చేసి కరీంనగర్ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సక్సెస్ చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల వారీగా పంచాయతీ కార్యదర్శులు మండల అధికారులు తాగునీటి సమస్య రాకుండా మిషన్ మోడ్ పనిచేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని నిధులు నిధుల వినియోగంపై పకడ్బందీ ప్రణాళిక అవగాహనతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రజల్ని కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని పేర్కొన్నారు. 99 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి గ్రామాలను సమూలంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో పల్లెలను ప్రగతి పథంలో పయనించేలా చూస్తామన్నారు. ఆయా మండలాలకు సంబంధించి అధికారులు వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోస్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, ఆర్డీవో కే మహేశ్వర్ డిపిఓ జగదీశ్వర్ డి ఆర్ డి ఓ శ్రీధర్ జిల్లా వైద్యాధికారి వెంకట రమణ సంక్షేమ అధికారి సరస్వతి హౌసింగ్ పిడి శ్రీనివాస్ స్పెషల్ ఆఫీసర్లు, వివిధ శాఖల జిల్లా మండల స్థాయి అధికారులు సర్పంచులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీకి కార్యకర్తలే నిజమైన హీరోలు

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపు బాధ్యత మీదే.**

**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత టిడిపి కార్యకర్తలే బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలి.**

**పార్టీ అభ్యున్నతికి మీరే స్ఫూర్తిగా నిలవాలి.**

**డిసిసిబి చైర్మన్ ఎం సూర్యనారాయణ రెడ్డి**



బద్వేలు ఉదయం ప్రతినిధి

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నిజమైన హీరోలని డిసిసిబి చైర్మన్ ఎం సూర్య నారాయణరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కార్యకర్తల కృషియే ప్రధాన కారణం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టిన టీడీపీ కార్యకర్తల సేవలను వినియోగిం చుకుంటామని ఆయన తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపుకు కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు పార్టీ అభ్యున్నతికి కార్యకర్తలే నిజమైన హీరోలని ఆయన అన్నారు. ప్రస్తుతం రాబోయే కార్పొరేషన్ మున్సిపల్ జిల్లా పరిషత్ మండల పరిషత్ పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులే గెలుపొందేలా క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ హయాంలో చేసిన ఆర్థిక విధ్వంసం తో పాటు రాష్ట్ర వెనుకబాటుకు కారణమైన విధానాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధికి టిడిపి కార్యకర్తలే గ్రామాల్లో బ్రాండ్ అంబాసిడర్లుగా పని చేయాలని చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ ఆధ్వర్యంలోబాల్య వివాహాల నిర్మూలన రథయాత్రను కార్యక్రమాన్ని ప్రారంభించిన మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ.

ఉదయం న్యూస్ వనపర్తి.

రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మరియు యాక్సెస్ టు జస్టిస్, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలన రథయాత్ర కార్యక్రమాన్ని మహబూబ్నగర్ జిల్లా మెంబర్ అఫ్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ జడ్పీ సీఈవో వెంకట్ రెడ్డి జ× పి శ్రీనివాస్ మరియు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ గారితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 2030 నాటికి మహబూబ్నగర్ జిల్లాలో బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలని కోరడం జరిగింది. దీనికి అధికారులు మరియు ప్రజలు సహకరించాలని కోరడం జరిగింది. జడ్పీ సీఈవో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం వచ్చినప్పుడే సమాజంలోని సామాజిక సమస్యలు అంతమవుతాయని పేర్కొన్నారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ తామస్ మాట్లాడుతూ బాల్య వివాహ నిర్మూలన రథయాత్ర జిల్లాలోని వివిధ గ్రామాలలో తిరిగి ప్రచారం చేస్తుందని తెలిపారు . బాల్యవివాహాలు ఎక్కడైనా జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1098 పోలీస్ 112 సమాచారం అందించాల్సిందిగా కోరడం జరిగింది.అనంతరం ఎంపీ మరియు జడ్పీ సీఈవో,సిఐ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా రూపొందించిన పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా రూపొందించిన బ్యానర్లపై సిగ్నేచర్ చేశారు, చివరగా బాల్యవివాహాలకు వ్యతిరేకంగా జిల్లా అధికారులు అందరితో కలిసి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. అనంతరం బాల్య వివాహ నిర్మూలన రథయాత్రను కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అర్బన్ ఏనుగొండ గేట్ వరకు ర్యాలీగా చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో జఱూా శైలాశ్రీ, +జుజూా అస్రకాద్రి, ఖ+దీఎ ూూా శంకరమ్మ, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ జిల్లా కోఆర్డినేటర్ చీ.విశ్వకాంత్, =ఖూా ౕఘటట ఎడ్విన్ టామ్, శ్రీలక్ష్మి, అరుణ, మిశీటా థామస్,తోట కన్నన్ రాజ్, అనగొండ రాజశేఖర్, జయ భారతి, చెన్నమ్మ, ముబీన్, షీ టీం,కళాజాత బృందం, ూఒుఖ టీం,ఖ+దీఎ స్టాఫ్ పాల్గొన్నారు.






## శాఖల వారీగా ప్రజావాణి దరఖాస్తుల సమీక్ష

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, శాఖల వారీగా సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు.

సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. అధికారులు ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ వెను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

వారి పరిధిలో లేని దరఖాస్తులను మరో శాఖకు బదిలీ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల పెండింగ్ అంశాన్ని సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు.

ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 352 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వృద్ధులు, దివ్యాంగులు కూర్చున్న చోటకే వెళ్లి జిల్లా కలెక్టర్ వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, లక్ష్మి కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




## బద్వేల్ మండల జడ్పిటిసి వంకెల చిన్న పోలిరెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

బీ కోడూర్ పోలీస్ స్టేషన్ లో రహస్య విచారణ

బద్వేలు ఉదయం ప్రతినిధి

బద్వేల్ మండలం చిన్న కేశంపల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం లో భారీ అవినీతి సొసైటీ చైర్మన్ గా పనిచేసిన వంకెలు చిన్న పోలిరెడ్డి చేసిన అక్రమాలపై విచారణ రైతులకు తెలియకుండానే వారి భూములపై లోన్లు 2007లో రుణమాఫీ అయిన డబ్బు మొత్తం కాజేసిన సొసైటీ బ్యాంకు చైర్మన్ వంకెల చిన్న పోలి రెడ్డి చంద్రబాబు ప్రభుత్వం లో జరిగిన రుణమాఫీని కూడా సొమ్ము చేసుకున్న అప్పటి సొసైటీ చైర్మన్ 2005 నుంచి 2022 వరకు సొసైటీ చైర్మన్ గా కొనసాగిన వంకె చిన్న పోలిరెడ్డి 2013లోనే వెలుగులోకి వచ్చిన అవినీతి వ్యవహారం స్థానిక టిడిపి నాయకుల సహకారం కూడా ఉండడంతో ఇంతకాలం కేసును తొక్కిపెట్టిన అధికారులు ప్రస్తుత డిసిసి బ్యాంకు చైర్మన్గా ఉన్న సూర్యనారాయణ రెడ్డి ప్రత్యేక చొరవ చూపడంతో ముందుకు సాగుతున్న విచారణ వివిధ రూపాలలో 15 కోట్లకు పైగా అవినీతి జరిగినట్లు అంచనాకు వస్తున్న అధికారులు జరిగిన అవినీతిపై సొసైటీ అధికారులు బద్వేలు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు సొసైటీ పై మొదటినుంచి అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి సొసైటీలో ఉండవలసిన ముఖ్యమైన రికార్డులు మాయం చేసినట్లు తెలిసింది చేసిన అవినీతి సొమ్ముతో పెద్ద ఎత్తున ఆస్తులు కూడబెట్టినట్లు మొదటినుంచి ఆరోపణలు ఉన్నాయి

ఉదయం
ఎడిటర్ : సి. శేఖర్ యం



## టీశీ ఇండియా 20 వరల్డ్ కప్ విజయంపై డిసిసిబి చైర్మన్ ఎం సూర్యనారాయణ రెడ్డి అభినందనలు..

**బద్వేలు. ఉదయం ప్రతినిధి**



కోట్లాదిమంది భారతీయుల కలలను నిజం చేయడమే కాకుండా 2026 టి20 ప్రపంచ వరల్డ్ కప్ లో భారత జట్టు చాలా అద్భుతమైన విజయాన్ని సాధించి మూడోసారి ఛాంపియన్గా నిలిచిన సందర్భంగా సోమవారం డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి టీ20 టీం ఇండియాకు" ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు...

అంతేకాకుండా 2007-2024 ప్రపంచ కప్పులను సైతం సొంతం చేసుకున్నాం భారత్ ఇప్పుడు తన ఖాతాలో 2026 టి20 ప్రపంచ కప్పును విజయం చేసుకుందన్నారు....

టి20 మ్యాచ్ పూర్తికాగానే ప్రపంచ వేదికపై టీం ఇండియా సత్తా ఏమిటో వాళ్లకి చూపించి భారత్ విజయ పథకాన్ని ఎగరవేసిందని కొనియాడారు...

ఈ క్రమంలో 20 ఈ విజయం భారతదేశ యువతకు క్రీడలపై భవిష్యత్తులో ఎంతో ఉత్సాహాన్ని పెంపొదించేటట్టు కలిగిస్తుందని చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు

## జిల్లాస్థాయి ఒలంపియాడ్ పరీక్షల్లో సత్తా చాటిన లయోలా స్కూల్ విద్యార్థులు



విద్యార్థులను అభినందించిన కరస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డి.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

తుగ్గలి మండల పరిధిలోని పెండేకల్ ఆర్.ఎస్ గ్రామంలో గల లయోలా స్కూలు విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగిన ఒలంపియాడ్ పరీక్షలలో సత్తా చాటినట్లు పాఠశాల కరస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం రోజున జరిగిన ఒలంపియాడ్ పరీక్షలలో 3వ తరగతి చదువుతున్న హన్విక 2వ బహుమతి, 4వ తరగతి చదువుతున్న పవన్ తేజ 2వ బహుమతి,6వ తరగతి చదువుతున్న రంగనాయకులు 3వ బహుమతి,9వ తరగతి చదువుతున్న ముడజీర్ 4వ బహుమతులను మరియు ప్రశంసా పత్రాలను సాధించినట్లు కరస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డి తెలియజేశారు. పరీక్షలలో సత్తా చాటి బహుమతులు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ప్రస్తుత పోటీ ప్రపంచానికి దీటుగా పోటీ పరీక్షలలో సత్తాచాటే విధంగా విద్యార్థులను తయారు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. పోటీ పరీక్షల్లో సత్తా చాటిన విద్యార్థులను లయోలా పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విబి--జి రామ్ జి ద్వారా 125 రోజులు ఉపాధి హామీ పనులు

**గ్రామసభ ద్వారా వికసిత్ గ్రామ పంచాయత్ ప్రణాళికలు. మండల ఏపీవో రామకృష్ణ.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



వికసిత్ భారత్ (విబి)--జి రామ్ జి పథకం ద్వారా ఏప్రిల్ నుండి 125 రోజుల వేతన ఉపాధి హామీ పనులను నిర్వహిస్తున్నట్లు తుగ్గలి ఏపీఓ రామకృష్ణ తెలియజేశారు. సోమవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలి లోని ఉపాధి హామీ కార్యాలయం నందు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధికి నూతన సంకల్పంతో పాటుగా ఉపాధికి కొత్త హామీలను ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆయన తెలియజేశారు. మండల వ్యాప్తంగా గ్రామ సభల ద్వారా వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలియజేశారు. ఈ ప్రణాళికలలో అన్ని పథకాలకు అనుసంధానం చేసే విధంగా ప్రభుత్వం రూపకల్పన చేసిందని ఆయన తెలియజేశారు. సాంకేతిక పరిజ్ఞానంతో శక్తివంతమైన నిరుద్యోగ భృతిని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన తెలియజేశారు. వికసిత్ భారత్ -- జి రామ్ జి ద్వారా 125 రోజుల వేతన ఉపాధి హామీ కల్పిస్తున్నామని,నిర్ణీత సమయంలోనే ఉపాధి కూలీలకు వేతనం చెల్లింపులు ఉంటాయని, వేతన ఆలస్యానికి కూడా పరిహారం ఉంటుందని ఆయన తెలియజేశారు. కావున అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ విబి--జి రామ్ జి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీఓ రామకృష్ణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈసీ రాజశేఖర్,టి.ఏ లు,ఎఫ్.ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో 24 జూనియర్ కాలేజీలకు రూ.593 కోట్లతో కొత్త భవనాలు!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణలో 24 జూనియర్ కాలేజీలకు రూ.593 కోట్లతో కొత్త భవనాలు

మైనారిటీ ప్రాబల్య ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. పిఎం జివికె, పథకం కింద రాష్ట్రంలోని 24 ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు కొత్త భవనాల నిర్మాణానికి రూ.593.70 కోట్లు కేటాయించింది. ఈ నిధుల్లో కేంద్రం 60%, రాష్ట్రం 40% భరిస్తుంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, నల్గొండ, ఆదిలాబాద్, నిర్మల్, మహబూబ్ నగర్, నిజామాబాద్, సంగారెడ్డి జిల్లాల్లోని కాలేజీలు ఈ పథకానికి ఎంపికయ్యాయి. ఈ కొత్త భవనాల ద్వారా 25 వేల మందికి పైగా విద్యార్థులు మెరుగైన విద్యా వసతులు పొందనున్నారు.

## కేంద్ర బిజెపి పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తక్షణమే తగ్గించాలి -సిపిఎం

**ఆత్మకూరు ఉదయం న్యూస్**




ఆత్మకూరు :గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచుతూ 60 వేల కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై వేయడాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి ఏ. రణధీర్, నాయకులు జి. నాగేశ్వరావు లు డిమాండ్ చేశారు. పశ్చిమాసియా సంక్షోభ పరిస్థితులను సాకుగా చూపి కొంత గ్యాస్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్యులపై ప్రత్యక్ష దాడికి పాల్పడ్డాన్ని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏకలవ్య నగర్ లో ఖాళీ సిలిండర్లతో నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏ. రణధీర్, జి. నాగేశ్వరావు లు మాట్లాడుతూ ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా చేస్తున్న యుద్ధం పేరుతో చమురు నిల్వల కొరత ఉండనున్నదనే సాకుతో గ్యాస్ ధరలు పెంచడం వల్ల ఇతర నిత్యవసర వస్తువుల ధరలు పెరగనున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పెంచినగ్యాస్ సిలిండర్ల ధరలను తక్షణమేరద్దు చేయాలనివారు డిమాండ్ చేశారు. విశ్వ గురువును అని తనకు తాను చెప్పుకునే నరేంద్ర మోడీ యుద్ధాన్ని ఎందుకు ఆపలేకపోయారని దుయ్యబట్టారు. అమెరికా చెప్పు చేతల్లో మన దేశ సార్వభౌమాధికారాన్ని తాకట్టు పెట్టారని విమర్శించారు. రానున్న రోజుల్లో ఇరాన్ పై యుద్ధం కొనసాగితే పెట్రోల్ డీజిల్ ధరలు కూడా పెంచనున్నారని చెప్పారు. బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని అన్నారు . అమెరికా ఏది చెబితే అది వినే విధంగా మన బలహీన ప్రధాని మోడీ వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చమురు దిగుమతులు చేసుకోవద్దని అమెరికా అధ్యక్షుడు ట్రంపు చెపుతుండగా ఆయనకు మోడీమోకరిలుతున్నారని అన్నారు.

# వేసవిలో 125 రోజుల ఉపాధి పని దినాలు

**రాయచోటి ,మార్చి 09: (ఉదయం ప్రతినిధి)**

వికసిత్ భారత్ జి రామ్ జి పతకంపై 125 రోజుల ఉపాధి హామీ గోడపత్రికను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సోమవారం ఉదయం పి జి ఆర్ ఎస్ హాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్భారత్ జి రామ్ జి పథక అమలు తో గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందుతాయాన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 2026 ఏప్రిల్ 01 నుంచి విబిజి రామ్ జి అమలు చేస్తుందన్నారు. ప్రస్తుతం జరుతున్న ఉపాధి పనులను ఇంకా పారదర్శకంగా నిర్వహించడం తో పాటు ఉపాధి వేతనదారులకు 125 రోజులు పని కల్పించడం జరుతుందని, రైతుల కు వ్యవసాయ పనుల సమయం లో కూలీల కొరత లేకుండా ఉండేందుకు గాను 60 రోజులు ఉపాధి విరామం ప్రకటించడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో సుస్థిర అభివృద్ధి కి అవసరం అయిన రోడ్లు, కాల్వలు పనులను, రైతులకు ఉపయోగపడే భూమి అభివృద్ధి పనులు, పండ్ల తోటల పనులు ఈ కార్యక్రమం ద్వారా అమలు జరుగుతాయని తెలిపారు. ఈ పథకానికి గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని అందుకు గాను మార్చి నెల అఖరు వరకు గ్రామాలలో ప్రచార కార్యక్రమాలను జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కళ్యాణి, డిఆర్ఓ మధుసూదన్ రావు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్లో మహిళల రక్షణ భద్రతపై మరొక సమావేశం నిర్వహించారు ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్పీ ధీరజ్ కుమార్ మహిళా భద్రత హక్కులపై విపులంగా వివరించారు. మహిళల భద్రత కోసం ప్రత్యేక పోలీస్ బృందం ఏర్పాటులిజిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ. అన్నమయ్య జిల్లాలో మహిళల పట్ల జరుగుతున్న అన్యాయాలను అరికట్టేందుకు ప్రత్యేక పోలీస్ బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ పోలీస్ శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు పేర్కొన్నారు. గ్రామ స్థాయికి వెళ్లి మహిళల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని మారుమూల గ్రామాల వరకు వెళ్లి మహిళల సమస్యలను తెలుసుకునే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ మహిళల భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించడం, అలాగే మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే పరిష్కరించే చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ



కార్యక్రమానికి విజయవంతం చేయడంలో మహిళల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళలపై లేదా చిన్నపిల్లలపై ఎటువంటి అన్యాయం జరిగినా దానిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని సూచించారు. చాలాసార్లు సమస్యలు కుటుంబంలో లేదా పరిసరాల్లోనే పరిమితం అవుతున్నాయని, అయితే సమయానికి పోలీసులకు సమాచారం అందితే వెంటనే చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు. మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని సమాజంలో ఇతరులకు జరిగిన అన్యాయం మనకు జరగదని అనుకోవడం సరికాదని పేర్కొన్నారు. అందువల్ల మహిళలు తమ హక్కులను తెలుసుకొని ధైర్యంగా ముందుకు రావాలని సూచించారు. తమ ఇంట్లో, వీధిలో, గ్రామంలో లేదా సమాజంలో ఏదైనా సమస్య ఎదురైన వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళల భద్రతకు పోలీస్ శాఖ అండగా ఉంటుందని మహిళల భద్రత కోసం పోలీస్ శాఖ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఏ సమయంలోనైనా ఫోన్ ద్వారా లేదా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించిన వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మహిళలు తమ లక్ష్యాలను సాధించే దిశగా ధైర్యంగా ముందుకు సాగాలని, వారి భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకంలిమదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధి కోసం మహిళల పాత్ర అత్యంత ముఖ్యమని మదనపల్లి శాసన సభ్యులు పేర్కొన్నారు. కుటుంబం నుండి సమాజ నిర్మాణం వరకు మహిళల సేవలు అపారమని, మహిళలే కుటుంబానికి ఆధారం, సమాజానికి మార్గదర్శకులని తెలిపారు. ప్రతి విజయం వెనుక మహిళల ప్రోత్సాహం, త్యాగం, కృషి ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తల్లి, చెల్లి, భార్యగా మహిళలు కుటుంబాన్ని సమగ్రంగా నిలబెడతారని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వ మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు బ్యాంకుల నుండి పెద్ద మొత్తంలో రుణాలు అందుతున్నాయని చెప్పారు. మహిళలు ఆ రుణాలను సమర్థవంతంగా వినియోగించి వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించాలని సూచించారు. మహిళల రుణాల తిరిగి చెల్లింపు రేటు అధికంగా ఉండటం వారి బాధ్యతాభావాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, గృహనిర్మాణ పథకాలు, గ్యాస్ సిలిండర్ల పంపిణీ, విద్యార్థుల చదువుకు ఆర్థిక సహాయం వంటి పథకాలు, పెన్షన్ పథకాల ద్వారా ఆర్థిక భరోసా పెన్షన్ పథకాల ద్వారా వృద్ధులు, వికలాంగులు మరియు ఇతర అర్హులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేసి వారి చదువుకు పూర్తి బాధ్యత తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి - సెర్ప్ మరియు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 120 మంది స్వయం సహాయక సభ్యులు ఉన్నతి ( పి ఎం ఎ జె ఏ వై) ఋణాల పంపిణీ క్రింద రూ.1, 72,50000/-( ఒక కోటి డెబ్బై లక్షల యాభై వేల రూపాయల ) మరియు 2025-26 ఆర్థిక సంవత్సరానికి బ్యాంకు లింకేజీ,ఉన్నతి,శ్రీనిధి, మెప్మా మరియు మహిళా ఎంటర్ పెన్యువార్స్ కు గాను 28,678 స్వయం సహాయక సంఘాలకు రూ. 2190.24 కోట్ల రూపాయల మేగా చెక్కులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు స్కూల్ విద్యార్థుల నృత్య ప్రదర్శన అందరిని అలరింపజేసింది . అనంతరం వివిధ శాఖల మహిళా అధికారులకు, ఉద్యోగులకు, ఎన్జీవోలకు, స్వచ్ఛంద సంస్థల మహిళలు, స్వయం సహాయ సంఘాల మహిళలకు, విద్యార్థినులకు షీల్డ్ ను అందించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని హైమావతి, హార్టికల్చర్ అధికారిని సుభాషిని,డి ఆర్ డి ఏ పి డి నాగేశ్వరరావు, మెప్మా పీడీ లక్ష్మి, డాక్టర్ కోటీశ్వరమ్మ, జిల్లా సమైక్య ప్రెసిడెంట్ మంజుల, పి ఓ ఆర్ డి ఎన్జీవో లలితమ్మ, వెలుగు ఎన్జీవో భాగ్యలక్ష్మి, చైతన్య చిల్డ్రన్స్ హోమ్ ప్రతినిధి కవిత, జిల్లా అధికారులు,వివిధ ప్రజా ప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, స్వయం సహాయక సంఘాల మహిళలు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

వేసవి ఉపాధి పనుల పోస్టర్ను విడుదల చేస్తున్న కలెక్టర్ నిశాంత్ కుమార్



## చెరువుల చుట్టూ ఆర్థిక కార్యకలాపాలు పెంచాలి: సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాతబస్తీలో పునరుద్ధరించిన రుక్న్-ఉద్-దౌలా చెరువును ప్రారంభించారు. చెరువులు మహిళలకు ఆదాయ వనరులుగా మారాలని, వాటి చుట్టూ ఆర్థిక కార్యకలాపాలు అభివృద్ధి చెందాలని ఆయన తెలిపారు.

గండిపేట నుంచి గౌరెల్లి వరకు మూసీ నది ఇరువైపులా నైట్ బజార్లు ఏర్పాటు చేసి స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది.

హైడ్రా ఆక్రమణలను తొలగించి చెరువును విస్తరించి, వాకింగ్ పాత్‌లు, ఓపెన్ జిమ్‌లు, పిల్లల ఆట స్థలాలతో ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చింది.

## ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను: పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని



**జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.

ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 169 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు.

# శనగ కొనుగోలు ప్రారంభం

**ఆత్మకూరు ఉదయం న్యూస్ కొత్తపల్లి :**



2025-26 రబీ సీజన్లో పండించిన శనగల కొనుగోళ్లను ఈ రోజు గోకవరం లో ప్రారంభించడం జరిగింది. వ్యవసాయం, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ అనుమతితో చీూఖీజుణ, చీజజఖీల శనగలను మద్దతు ధర కింద సేకరించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు. జవీ ూూూ ద్వారా కొనుగోళ్ల జరుగుతుంది అని,రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి,మద్దతు ధర రూ.5,875 / క్వింటాల్ గా ప్రభుత్వం నిర్ణయించింది అని తెలియచేసారు. పంట నమోదు చేసుకున్న రైతులు ఆధార్, పొల్లం పాసుబుక్, బ్యాంకు అకౌంట్ జిరాక్స్ తీసుకొని రైతు సేవ కేంద్రం ని సశీప్రదించాలి. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం, మార్కుఫెడ్ బ్రాంచ్ మేనేజర్ ంనవీన్, మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, నారపు రెడ్డి,ూూజూ చైర్మన్ నాగేశ్వరరావు,గోకవరం రైతు సేవ సిబ్బంది, వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు .

**ఉదయం న్యూస్ వనపర్తి.**



తెలంగాణ రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాల్లో పురోగతి సాధించి స్వయం సమృద్ధి చెందడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి తెలంగాణ ముద్దుబిడ్డ నల్లమల్ల టైగర్ రేవంత్ రెడ్డి ఒక సంకల్ప దీక్షతో సాధికారత దిశగా ముందుకు సాగుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రజా డాక్టర్ పగిడాల శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా అభివర్ణించారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని అత్యంత వైభవంగా జరుపుకుంటున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం రాబోయే రోజుల్లో మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా విద్యాపరంగా ఉద్యోగ పరంగా అభివృద్ధి సాధించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రజా డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.

## ఉద్యోగాలిప్పిస్తానని 40 లక్షలు కుచ్చుటోపి పెట్టిన మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో ప్రస్తుతం ఒక సంఘటన హాట్ టాపిక్ గా మారింది. పట్టణ ప్రజలందరి నోట ఒకటే మాట ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ టోకరా, నిరుద్యోగులను బురిడీ కొట్టించిన వైస్ చైర్మన్, ఉద్యోగాల పేరుతో శఠగోపం పెట్టిన మోసగాడు, నిరుద్యోగులను నట్టేట ముంచిన మహా మాయగాడు, అంటూ ఏ నోట విన్న ఇదే మాట వినపడుతోంది వివరాల్లోకి వెళితే ఎమ్మిగనూరు పట్టణంలో వైసిపి ప్రభుత్వ హయాంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గా ఉన్న నజీర్ అహ్మద్ కౌలు అనే కసువు పూడ్చే సాధారణ వ్యక్తిని సూపర్వైజర్ గా నియమించి అతని ద్వారా ఎమ్మిగనూరు మరియు ఎమ్మిగనూరు పట్టణ పరిసర ప్రాంతాలకు చెందిన వారికి ఉద్యోగాలు ఇప్పిస్తానని 15 మంది దగ్గర నుండి ఒక్కొక్కరి దగ్గర రెండు లక్షల యాభై వేలు రూపాయలు సుమారుగా 40 లక్షల రూపాయలకు పైగా కుచ్చుటోపి వేసిన సంఘటన ఎమ్మిగనూరు పట్టణంలో జరిగింది. నజీర్ అహ్మద్ పథకం ప్రకారంగానే ప్రణాళిక అమలు చేస్తూ బాధితులకు మీరందరూ కౌలు అనే వ్యక్తికి డబ్బులు ఇవ్వండి నేను ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పడం జరిగిందని బాధితులు చెబుతున్నారు.

# బాల్య వివాహ ముక్త భారత్: 'బాల వివాహ ముక్తి రథం'తో వనపర్తి , జోగులాంబ గద్వాల , మహబూబ్నగర్ జిల్లాలో100 రోజుల అవగాహన యాత్ర ముగిసింది . రూరల్ డెవలప్మెంట్ ప్రెసిడెంట్ చిన్నమ్మ థామస్.

**ఉదయం న్యూస్ వనపర్తి**

గ్రామ గ్రామాన చైతన్యం: జిల్లాలోని మారుమూల గ్రామాలు, పట్టణాల్లో పర్యటించిన 'బాల వివాహ ముక్తి రథం'.మూడు దశల్లో ప్రచారం: మత పెద్దలు, విద్యార్థులు, పంచాయతీలు మరియు వివాహ సేవా నిర్వాహకులతో ప్రత్యేక అవగాహన.సామాజిక ఉద్యమం: బాల్య వివాహాలకు వ్యతిరేకంగా వేల సంఖ్యలో ప్రజల చేత ప్రమాణం.చట్టపరమైన హెచ్చరిక: 'బాల్య వివాహం అంటే పసిబిడ్డపై అత్యాచారమే' -- ఇది శిక్షార్హమైన నేరం. వనపర్తి జిల్లా తేదీ - 09-03-2026భారత ప్రభుత్వ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ పిలుపు మేరకు, దేశవ్యాప్తంగా చేపట్టిన 100 రోజుల సాంద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాలో లో 'బాల వివాహ ముక్తి రథం' యాత్ర విజయవంతంగా ముగిసింది. దేశంలోనే అతిపెద్ద స్వచ్ఛంద సంస్థల నెట్వర్క్ 'జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్' భాగస్వామ్యంతో, స్థానిక స్వచ్ఛంద రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.

ఈ సందర్భంగా =బతీఖశ్రీ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ చిన్నమ్మ తామస్ మాట్లాడుతూ.. "మా నిస్వార్థ ప్రయత్నాలకు ప్రజల నుండి లభించిన స్పందన చూస్తుంటే, వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్నగర్ జిల్లాలు బాల్య వివాహ రహిత మరియు బాల్య వివాహ రహిత భారతదేశం అనే లక్ష్యానికి మనం చాలా దగ్గరగా ఉన్నామని నమ్మకం కలుగుతోంది," అని ఆశాభావం వ్యక్తం చేశారు.

గణాంకాలు మరియు ప్రయాణం

ఈ రథయాత్రను జిల్లాలో వనపర్తి జిల్లాలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, జిల్లాకలెక్టర్ ఆదర్శ సురభి ఐఏఎస్ మరియు ఎస్పీ సునీత రెడ్డి , జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి ,



రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ చిన్నమ్మ తామస్, బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కార్మిక శాఖ అధికారి , జిల్లా బాలల సంరక్షణ అధికారి ప్రారంభించారు.

జోగులాంబ గద్వాల జిల్లాలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, జిల్లా కలెక్టర్ బి సంతోష్ ఐఏఎస్ గారు మరియు అదనపు ఎస్పీ శంకర్ , జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని సునంద, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ చిన్నమ్మ తామస్, బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కార్మిక శాఖ అధికారి , జిల్లా బాలల సంరక్షణ అధికారి ప్రారంభించారు.

మహబూబ్నగర్ జిల్లాలో మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ,,గ్గా జజూూ వెంకట్ రెడ్డి, రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ చిన్నమ్మ తామస్, బాలల సంక్షేమ కమిటీ చైర్మన్ మరియు సభ్యులు జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కార్మిక శాఖ అధికారి , జిల్లా బాలల సంరక్షణ అధికారి ప్రారంభించారు.

గత 30 రోజుల్లో ఈ రథం:సుమారు 7200 కిలోమీటర్లు ప్రయాణించింది.730 గ్రామాలను చేరుకుంది. దాదాపు 8,80,000మంది ప్రజలను ఈ ఉద్యమంలో భాగస్వాములను చేసింది.

ప్రధాన రహదారులకే పరిమితం కాకుండా, మోటార్ సైకిళ్లు మరియు సైకిల్ యాత్రల ద్వారా మారుమూల తండాలకు, గ్రామాలకు కూడా సందేశాన్ని చేరవేసింది.

మూడు దశల వ్యూహం

ఈ ప్రచారాన్ని అత్యంత శాస్త్రీయంగా మూడు దశల్లో నిర్వహించారు:

1. మొదటి దశ: విద్యాసంస్థల్లో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించడం.
2. రెండవ దశ: మత పెద్దలు, వివాహ శుభకార్యాలతో సంబంధం ఉన్న కేటరర్లు, డెకరేటర్లు, బ్యాండ్ మేళం మరియు కళ్యాణ మండప యజమానులను కలిసి, వధూవరుల వయస్సు ధృవీకరించుకున్న తర్వాతే సేవలు అందించాలని కోరడం.న
3. మూడవ దశ: గ్రామ పంచాయతీల్లో ప్రజాప్రతినిధుల సమక్షంలో గ్రామస్థులను చైతన్యపరచడం.

"బాల్య వివాహం అనేది కేవలం సామాజిక దురాచారం మాత్రమే కాదు, అది చట్టం దృష్టిలో పసిబిడ్డపై జరిగే అత్యాచారం. ఇది ఒక బాలిక ఎదుగుదలను చిదిమేసి, ఆమెను అనారోగ్యం, నిరక్షరాస్యత మరియు పేదరికంలోకి నెట్టివేస్తుంది," అని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రెసిడెంట్ చిన్నమ్మ తామస్ పేర్కొన్నారు.

మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ డిసెంబర్ 4, 2025న ప్రారంభించిన ఈ 100 రోజుల ప్రచారం ఇప్పుడు ప్రజా ఉద్యమంగా మారింది. ప్రభుత్వ యంత్రాంగం, ఎన్నికైన ప్రతినిధులు మరియు సామాన్య ప్రజల మద్దతుతో 'బాల్య వివాహ రహిత జిల్లా' లక్ష్యాన్ని త్వరలోనే సాధిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# రాజ్యసభకు ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి .



**ఉదయం న్యూస్ వనపర్తి.**

మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ.జి. మధుసూదన్ రెడ్డి (GMR) అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ. తుమ్మల నాగేశ్వరరావు గారిని కలిసి కౌకుంట్ల మండల కేంద్రంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, నియోజకవర్గంలో కొత్తగా 7 గ్రూజూ లు ఏర్పాటు చేయాలని, పేరూరు, చౌదర్పల్లి గ్రామాలలో కొత్తగా ఏఈఓ క్లస్టర్లను ఏర్పాటు చేయాలని, దేవరకద్ర, కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రాలలో ాజణా ఆఫీసులను మంజూరు చేయాలని కోరిన ఎమ్మెల్యే జియంఆర్ గారు, ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన వ్యవసాయ శాఖ మంత్రివర్యులు .తుమ్మల నాగేశ్వరరావు .

# ద్వితీయ బహుమతి ఎస్కే సోని( శ్రీ రాఘవేంద్ర స్కూల్ )విద్యార్థిని

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన టెన్త్ క్లాస్ మోడల్ టెస్ట్ విజేతలకు బహుమతులు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఎస్ఎఫ్ఐ ఫిబ్రవరి నెల లో నిర్వహించిన ప్రజ్ఞా వికాస్ పరీక్ష లో ఆళ్లగడ్డ మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో వచ్చిన విద్యార్థులకు ఈరోజు బహుమతులు అందజేయడం జరిగింది. ప్రథమ బహుమతి ఎస్ ఎం డి ఫయాజ్ ప్రజ్ఞ స్కూల్ ద్వితీయ బహుమతి ఎస్.కె సోనీ,( శ్రీ రాఘవేంద్ర స్కూల్) బి భార్గవ్ నరసింహ,(శ్రీ చైతన్య స్కూల్)

తృతీయ బహుమతి డి చైతన్య కుమార్ ( ఎద్దుల పాపమ్మ స్కూల్) గెలుచుకున్న విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లతీఫ్ మరియు కమిటీ మెంబర్స్ ప్రజ్ఞ, శ్రీ రాఘవేంద్ర, శ్రీ చైతన్య ,ఎద్దుల పాపమ్మ స్కూల్స్ మేనేజ్మెంట్, ప్రిన్సిపల్స్ మరియు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు



విద్యార్థులతో మాట్లాడుతూ మేము చదువుకునేటప్పుడు ఏడో తరగతికి కూడా పబ్లిక్ పరీక్ష ఉండేదని ఇప్పుడు అది పోయి కేవలం పదో తరగతి మాత్రమే జరుగుతుందని అన్నారు అప్పట్లో బాగా కష్టపడి చదువుకునే వాళ్లమని కానీ ఇప్పుడు విద్యార్థులు మొబైల్ ఫోన్స్ కు, సోషల్ మీడియాకు అలవాటు పడి చదువును నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు ఇవన్నీ పక్కనపెట్టి

పోటీ పరీక్షలకు

సిద్ధం కావాలని బాగా చదువుకుంటేనే ఈ సమాజంలో

నీకంటూ ఒక స్థాయి ఉంటుందని పేర్కొన్నారు ప్రతి సంవత్సరం ఇలానే పదవ తరగతి పరీక్షలకు ముందు విద్యార్థుల్లో భయం పోగొట్టడం కోసం ఈ టెన్త్ క్లాస్ మోడల్ టెస్ట్ పరీక్ష విద్యార్థులకు ఉపయోగపడుతుందని చదివే చదువులో రాసే పరీక్షలు మెలకువలు తెలుస్తాయని విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ మెంబర్స్ సంతోష్, ప్రేమానంద్ తదితరులు పాల్గొన్నారు.

# అరుణమ్మ అభివృద్ధికి సహకరిస్తుంది కానీ అడ్డుకోదు - బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి .

**ఉదయం న్యూస్ వనపర్తి**



కాంగ్రెస్ నాయకులూ కార్యకర్తలు నిద్రనుంచి మేల్కొని మాట్లాడండి, డీకే అరుణమ్మగారు జూరాల బ్రిడ్జి దగ్గర ఇరిగేషన్ నిధులతో నిర్మించే లో లేవల్ బ్రిడ్జిని నిర్మించడం వల్ల జూరాల డ్యామ్ లైఫ్ పెరుగుతుందని భారీ వాహనాలవల్ల డ్యామ్ కు రక్షణ కల్పించాలన్న ముందుచూపుతోటి మాత్రమే మాట్లాడినారు.

ఆత్మకూర్ - కొత్తపల్లి బ్రిడ్జిని కూడా నిర్మించండి మేము సహకరిస్తాము అని క్లియర్ గా మాట్లాడిన వీడియోను మల్లి ఒకసారి చూడండని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డ్ కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి మాట్లాడారు.రెండున్నర సంవత్సరాలుగా ఆత్మకూరు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న మంత్రిగారు మీరు చేసిన అభివృద్ధి ఏంది అరుణమ్మ అడ్డుకున్నదేంది.వాకిటి శ్రీహరిగారు గతంలో మీరు, మీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు, గ్యారంటీలను తుంగలో తొక్కి ప్రజలలో తిరగడానికి మొఖం చాటేసిన మీరు, అరుణమ్మ గారి మాటలను వక్రీకరించి కార్యకర్తలను రెచ్చగొట్టి ధర్నాలు చేస్తాననడం మీ విజ్ఞతకే వొదిలేస్తున్నాం.ధర్నాలు చేసే కాంగ్రెస్ నాయకులూ, కార్యకర్తలు ఆత్మకూర్ అభివృద్ధికి1. మీ మంత్రి ఎన్ని నిధులు తెచ్చారు అనే దానిపైన ధర్నాచేయండి.. ?ఆత్మకూర్ రెవెన్యూ డివిజన్ ఏమైందని ధర్నా చేయండి3. ?50 పడకల దవాఖాన ఏమైందని అడగండి4. ?ట్యాంకుబండ్ అభివృద్ధి ఏమైందని నిలదీయండి 5. ?మంత్రి శ్రీ జూపల్లి కృష్ణారావు శివాలయం గుడి అభివృద్ధికి ఇస్తానన్న 36 లక్షల రూపాయాలేమైనవని ధర్నాచేయండి దానికి బీజేపీ మద్దతిస్తుంది.అంతేకాని మంత్రిమెప్పుకోసమో, కాంగ్రెపార్టీ ఉనికి కోసమో ఆరాటపడకండి.హైదరాబాద్ ఎర్రమంజిల్ జలసౌధ

మహబూబ్ నగర్ జిల్లా ఇరిగేషన్ ప్రాజెక్టులపై సమావేశంలో అధికారులపై మంత్రి వాకిటి శ్రీహరి దబాయింపు.జూరాల డౌన్ స్ట్రీమ్ లో డ్యాం సేఫ్టీ కోసం ఇరిగేషన్ బ్రిడ్జి అవసరమనే వాస్తవాన్ని సమావేశంలో తేల్చి చెప్పిన ఇరిగేషన్ అధికారులు.డ్యాం దగ్గర ఇప్పటికిప్పుడు సేఫ్టీ బ్రిడ్జి అవసరమని సమావేశంలో మంత్రుల ముందు కుండబద్దలు కొట్టినట్లు చెప్పిన ఇరిగేషన్ జజు.ఇరిగేషన్ ఉన్నతాధికారి సమాధానాన్ని జీర్ణించుకోలేని మంత్రి వాకిటి, వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఇరిజేషన్ అధికారుల పై మంత్రి దబాయింపు.ఇరిగేషన్ ప్రాజెక్టుల పై అధికారులకన్న తనకే ఎక్కువ తెలిసినట్లు.. తప్పుదోవ పట్టించకండి జజు అంటూ. అక్కసు వెళ్లగక్కిన మంత్రి వాకిటి.నరేంద్రమోడిపాలనలో భారతావని ఎలా అభివృద్ధి చెందుతుందో ,కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఎలా అధోగతి పాలైందో ప్రజలు అంతా గమనిస్తున్నా.బంగ్ల లక్ష్మీకాంత్ రెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

# పట్టాదారు పాస్బుక్స్ పంపిణీ గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



నందవరం మండలంలోని రాయచోటి గ్రామంలో నిర్వహించిన పట్టాదారు పాస్బుక్ పంపిణీ గ్రామ సభలో గౌరవ ఎమ్మెల్యే డా. బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు.మొదటగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు గ్రామంలోని వ్యవసాయ భూములను సందర్శించి రైతులతో కలిసి భూమి సర్వే మరియు సరిహద్దులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు, వీఆర్ఓ మరియు ఎంఆర్ఓలతో మాట్లాడి భూ వివరాలపై సమీక్షించారు.తదుపరి రైతులకు ప్రభుత్వం లో గోతో ముద్రించబడిన పట్టాదారు పాస్బుక్స్ ను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రైతులకు భూ హక్కుల పరిరక్షణలో పట్టాదారు పాస్బుక్స్ ప్రాముఖ్యత గురించి వివరించారు.అనంతరం గ్రామంలో సుమారు రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. గ్రామంలోని పలు ప్రాంతాలను సందర్శించి కొత్త డ్రైనేజ్ వ్యవస్థలు, రోడ్ల నిర్మాణంపై అధికారులకు సూచనలు చేశారు.తరువాత గ్రామ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలతో సమావేశం నిర్వహించి పార్టీ కార్యక్రమాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, మండల కమిటీ సభ్యులు, ఎంఆర్ఓ, ఈఓఆర్డీ, రెవెన్యూ మరియు సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు



**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**

ఎమ్మిగనూరు పట్టణంలోని మునిసిపల్లో గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ జయ నాగేశ్వర్ రెడ్డి గారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధి ( ఏపీ సీఎంఆర్ఎఫ్) చెక్కులను ఎమ్మిగనూరు నియోజకవర్గ లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మూడు మండలాలు మరియు పట్టణానికి చెందిన మొత్తం 16 మంది లబ్ధిదారులకు రూ.10,35,356 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. గత 20 నెలల కాలంలో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 249 మంది లబ్ధిదారులకు రూ.1.96 కోట్ల ఆర్థిక సహాయం అందించబడినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య సమయంలో భారీ వైద్య ఖర్చులను భరించలేని పరిస్థితుల్లో సీఎం రిలీఫ్ ఫండ్ గొప్ప ఆర్థిక భరోసాగా నిలుస్తోందన్నారు. ప్రజల ఆరోగ్యం మరియు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం వేగంగా స్పందిస్తూ అవసరమైన సహాయాన్ని అందిస్తున్నదని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, మండల మరియు పట్టణ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# టీ 20 ప్రపంచ కప్ ఫైనల్లో న్యూజిలాండ్

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

టీ 20 ప్రపంచ కప్ ఫైనల్లో న్యూజిలాండ్ పై భారత్ ఘనవిజయం సాధించిన సందర్భాన్ని పురస్కరించుకొని భారత్ క్రికెట్ జట్టుకు అభినందనలు తెలిపేందుకు అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ భాష ఆధ్వర్యంలో నేడు ఆళ్లగడ్డ టౌన్ లోని శ్రీ విజ్ఞాన భారతి హై స్కూల్ లో కరస్పాండెంట్ ఎన్ శివకుమార్ మరియు సుబ్రహ్మణ్యం వెంకటయ్య ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నాలుగు రోడ్ల కూడలి వరకు వరల్డ్ కప్ విజేతలైన క్రికెట్ టీం బ్యానర్ తో ర్యాలీగా జయహో భారత్ విశ్వ విజేత జయహో భారత్ మాతాకీ జై క్రికెట్ టీం సూర్యకుమార్, సంజు శాంసన్ , అభిషేక్ శర్మ, బూమ్రా, పటేల్ పేరుపేరునా అదుర్స్ అంటూ నినాదాలతో దేశభక్తితో క్రికెట్ విజేతలకు వందనం అభివందన మంటూ ఆనంద ఉత్సాహాలతో స్ఫూర్తినింపారు ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ రెపరెపలాడుతున్న వివరణ త్రివర్ణ పతాకం విశ్వవిజేత భారత్ అంటూ చరిత్ర సృష్టించాలన్న మేమే చరిత్ర తిరగరాయాలన్న మేమే మాకు ఎవరు ఎదురు వచ్చినా మేము ఎవరికిని ఎదురొచ్చిన విజయం మాదే మాదే మాదే అంటూ క్రికెట్ జట్టును గురించి అభినందిస్తూ అందుకో వందనం కోట్లాది భారత జనహృదయ విజేతలైన మన క్రికెట్ టీంకు అపుస్మ ఆళ్లగడ్డ నియోజవర్గం యూనిట్ తరఫున ఆళ్లగడ్డ నియోజకవర్గం

తరఫున క్రీడాకారుల తరఫున విద్యార్థుల తరఫున విద్యాసంస్థల తరఫున హృదయపూర్వకమైన అభివందనాలు జయహో భారత్ విశ్వవిజేత జయహో అంటూ సందేశాన్ని ఇచ్చారు

# ఇరాన్తో ఎలాంటి డీల్ ఉండదు

చమురు ధరలు దారుణంగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. ఇరాన్పై యుద్ధం కారణంగా భారత్ సహా అనేక దేశాలు ఇంధన సమస్యలు ఎదుర్కోబోతున్నాయి. ఇప్పటికే గ్యాస్ ధరలు పెంచేశారు. సిలిండర్పై 80 రూపాయాలు పెరిగింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేవలం గృహవినయోగ సిలిండర్లనే సరఫరా చేయాలని నిర్ణయించారు. కమర్షియల్ సిలిండర్లపై ఆంక్షలు విధించారు. కేవలం గృహావసరాలకే సరఫరా చేయాలని దేశాలు ఇచ్చారు. ఇకపోతే విదేశాల్లో సైతం కార్ల ఇంధన ధరలు పెరిగాయి. అమెరికాలోనూ గ్యాస్ ధరలతో అక్కడి వారు గగ్గోలు పెడుతున్నారు. ఇరాన్పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం కొనసాగుతున్నది. పది రోజులుగా వరుస దాడులు జరుగుతున్నాయి. ఇది ఇంకెంత కాలం సాగుతుందో చెప్పలేం. మర్మూజ్ జలసంధి మూసివేత కారణంగా చమురు నౌకలు కదిలే పరిస్థితి లేదు. అందుకే యుద్ధంతో భారత్ చమురు దిగుమతులకు ముప్పు ఏర్పడే ప్రమాదం కనిపిస్తున్నది. యూరప్లో చమురు ధరలు బ్యారెల్కు 20 డాలర్లు పెరిగి 80 డాలర్లకు చేరింది. హోర్మోజ్ జలసంధి కూడా మూతపడితే 100 డాలర్లకు కూడా చేరే ప్రమాదం పొంచి ఉన్నదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సూయిజ్ కాలువ, ఎర్ర సముద్రం నౌకాయానా నికి తీవ్ర అంతరాయం కలుగుతున్నది. దీంతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం పడుతున్నది. ఈ మార్గాల్లో భారత్ రోజుకు 26 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకుంటుంది. ఒకవేళ బ్యారెల్కు 10 డాలర్ల చొప్పున పెరిగితే, మొత్తం 15 బిలియన్ డాలర్ల అధిక వ్యయం అవుతుంది. పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ ఒపెక్ ఉత్పత్తిని పెంచవచ్చు. కానీ దీర్ఘకాలిక యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించే ప్రమాదం ఉన్నది. అంతేకాకుండా గల్ఫ్ దేశాలకు ఆర్థిక నష్టాలు, అమెరికా ప్రతిష్ఠకు విఘాతం కలిగే పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధ వాతావరణంతో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్తోపాటు పశ్చిమాసియాలోని ఆర్థిక వ్యవస్థలు, ప్రజల రోజువారీ జీవితాలను సంక్షోభం లోకి నెట్టేలా కనిపిస్తున్నది. ట్రంప్ మూర్ఖపు నిర్ణయం కారణంగా ప్రపంచం మొత్తం ఆర్థిక చక్రబంధంలో ఇరుక్కోవాలసి వస్తోంది. చమురు సరఫరా మార్గాల్లో అంతరాయల వల్ల వాటి ధరలు విపరీతంగా పెరిగి, దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది.చమురు ధరలు పెరగడంతో వాల్స్ట్రీట్ 800 పాయింట్లు పడిపోయింది. పెట్రోల్, ఆహారం సహా అన్నింటి ధరలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులు చమురు కంపెనీలకు లాభాలు తెచ్చిపెట్టవచ్చు. కానీ ప్రజలకు ఇబ్బందులు తప్పవు. అమెరికాకు దేశీయంగా చమురు ఉత్పత్తి ఎక్కువగా ఉండటం కొంత ఉపశమనం కావొచ్చు. కానీ ఇరాన్ బలాన్ని పట్టించుకోకపోతే ఇది ఇరాక్ యుద్ధంలా పెద్ద తప్పుగా మారే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతున్నది. ఈ యుద్ధంలో అణ్వాయుధాల వినియోగం జరిగినా, రష్యా, చైనా ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగినా అత్యంత ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. ఈ యుద్ధం వల్ల జపాన్ వంటి ఆసియా దేశాలు అమెరికాపై నమ్మకం కోల్పోయి డాలర్కు దూరమయ్యే ప్రమాదం కూడా ఉంటుందనే అభిప్రాయాలు ఉన్నాయి. అమెరికా- ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను తిప్పి కొట్టేందుకు ఇరాన్ చేస్తున్న ప్రతిదాడుల కారణంగానే ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేలా లేవు. ఇరాన్ తలొగ్గేది లేదని, లొంగిపోయేది లేదని తేల్చి చెప్పింది.

# దేవర కార్యక్రమానికి ఎమ్మెల్యే గుమ్మూరు జయరాం రాక

**హోలగుంద ఉదయం న్యూస్**



మండల పరిధిలో, కోగీల తోట గ్రామం లో సోమవారం ఊరు దేవర కార్యక్రమానికి గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరామ్ ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ వస్తున్నట్టు గ్రామ సర్పంచ్ తనయుడు నాగప్ప నాయుడు . మొదట మాగి బీరప్ప గ్రామానికి విచ్చేయనున్నారు టిడిపి నాయకులు మండల నాయకులు గుమ్మనూరు అభిమానులు, గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తూ అందరూ పాల్గొనవలసిందిగా తెలిపారు .

# కట్ చేస్తే




ఇటీవల వరుస విజయాలతో దూసుకుపోతున్న నిర్మాతల ద్వయం బన్నీ వాస్, వంశీ నందిపాటి నుంచి మరో వినోదాత్మక చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది. నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్లపై రూపొందిన 'హే బల్‌వంత్' చిత్రం ఫిబ్రవరి 20న విడుదలకు సిద్ధమైంది. ముందుగా 'హే భగవాన్'గా ఉన్న ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు సూచన మేరకు టైటిల్ మార్చారు. గోపీ అచ్చర దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో సుహాస్, శివానీ నాగారం ప్రధాన పాత్రల్లో నటించగా, సీనియర్ నటుడు నరేష్, యాంకర్ స్రవంతి కీలక పాత్రలు పోషించారు. త్రిశూల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి. నరేంద్ర రెడ్డి నిర్మించారు. చిత్ర ప్రమోషన్‌లో భాగంగా హైదరాబాద్‌లో ప్రత్యేక ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో సందీప్ కిషన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సందీప్ కిషన్ మాట్లాడుతూ.. సుహాస్ కథను నమ్మి సినిమాలు చేసే నటుడని, అతని నిజాయితీ తనకు చాలా ఇష్టమని సందీప్ కిషన్ అన్నారు. టైటిల్ మార్పుతో సినిమా మీద ఆసక్తి మరింత పెరిగిందని, టీజర్ ఆకట్టుకుందని తెలిపారు. మంచి ప్రమోషన్‌తో ప్రేక్షకుల్లో బజ్ క్రియేట్ చేశారని, సినిమా తప్పకుండా విజయాన్ని అందుకుంటుందనే నమ్మకం వ్యక్తం చేశారు. శివానీ నాగారం మాట్లాడుతూ.. టైటిల్ మార్పు సమయంలో కొంత టెన్షన్ ఉన్నా, ఇప్పుడు సినిమా మీద పూర్తి నమ్మకం ఉందని శివానీ అన్నారు. వినోదం, భావోద్వేగం కలగలిపిన పూర్తి ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరిస్తుందని తెలిపారు. సుహాస్‌తో పని చేయడం ప్రత్యేక అనుభవమని చెప్పారు. కథానాయకుడు సుహాస్ మాట్లాడుతూ " నన్ను ఎప్పుడూ ఎంకరైజ్ చేసే హీరో సందీప్‌కిషన్‌కు నా కృతజ్ఞతలు. టీమ్ అంతా ఎంతో కష్టపడి ఈ సినిమా చేశారు. నిర్మాత ఎక్కడా రాజీ పడ లేదు.. షూటింగ్ అంతా ఎంతో పాజిటివ్‌గా జరిగింది. వంశీ నందిపాటి గురించి ఇంతకు ముందు విన్నాను. ఈసినిమాతో ఆయనెంటో తెలిసింది. ఆయన మంచి ప్లానింగ్‌తో సినిమా మీద బజ్ తీసుకొచ్చాడు. దర్శకుడు గోపీ ఈ సినిమాతో ఆయన డ్రీమ్ నెరవేర్చుకున్నాడు. శివానీ, సుదర్శన్‌లు ఇద్దరూ సూపర్‌గా యాక్ట్ చేశారు. నా కెరీర్‌లో మజిలీ సినిమాతో బ్రేక్ వచ్చింది. మంచి ఆఫర్లు వస్తున్నాయి. ఆ సమయంలోనే పెద్ద హీరోయిన్‌తో ఓ సినిమాలో ఆఫర్ వచ్చింది. సినిమాలో హీరోయిన్‌తో క్లోజ్‌గా ఉండే పాత్ర అది.

నా ముందే ఒకాయన సెట్‌లో ఇతనిని ఎందుకు పిలిచారు? అన్నారని కానీ కట్ చేస్తే ఇటీవల కీర్తిసురేష్‌తో కలిసి ఉప్పు కప్పురంబు అనే సినిమా చేశానని, నేను గ్రేట్‌గా ఫీలయిన మూమెంట్ అది. ఎవరైనా మిమ్మలను తక్కువ చేసి మాట్లాడితే మీరు నవ్వి ఊరుకోండి.. ఎవరైనా ఏదైనా సాధించవచ్చు. ఇక 'హే బల్‌వంత్'తో నాకు పెద్ద హిట్ వస్తుందని నమ్ముతున్నాను' అన్నారు.

# రంభ రీ ఎంట్రీ



సీనియర్ సినీ నటి రంభ 16 యేళ్ళ తర్వాత మళ్ళీ వెండితెరపై కనిపించనున్నారు. 90 దశకంలో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన రంభ, 1992లో సర్గమ్ అనే మలయాళ చిత్రంలో నటించింది. ఆ సినిమా తెలుగులో సరిగమలు పేరుతో విడుదలైంది. అదే యేడాది ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వం వహించిన ఆ ఒక్కటి అడక్కు సినిమాలో రాజేంద్ర ప్రసాద్‌కు జోడీగా నటించి తెలుగులో కెరీర్ ప్రారంభించింది. ఆ తర్వాత ఆమెకు వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. ఆపై సంవత్సరం కార్తీక్ హీరోగా నటించిన 'ఉల్లత్తై అల్లిత్తా' సినిమా ద్వారా కోలీవుడ్ ప్రేక్షకులకు కూడా పరిచయమయ్యింది.

ఆ తర్వాత నుంచి రెండు దశాబ్దాల వరకు ఆమె కెరీర్ విజయవంతంగా కొనసాగింది. చిరంజీవి, రజనీ కాంత్, కమల్ హాసన్, మమ్ముట్టి, శివరాజ్ కుమార్, సల్మాన్ ఖాన్, గోవింద, మిథున్ చక్రవర్తి, అక్షయ్ కుమార్, సన్నీ డియోల్, సునీల్ శెట్టి, విజయ్ వంటి స్టార్ హీరోల సరసన కథానాయికగా చేసి ఓ వెలుగు వెలిగింది. అటుపై బాలీవుడ్‌లోనూ అడుగు పెట్టి అక్కడా తనకంటూ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. అంతేగాక కన్నడ, బెంగాలీ, భోజ్‌పురి, ఓ ఆంగ్ల చిత్రంలోనూ నటించి మెప్పించింది. ఆమె నటించిన అనేక చిత్రాలు ఘన విజయం సాధించడంతో ఆమెకు అభిమానుల సంఖ్య కూడా ఎక్కువే.

తెలుగులో ఆమె చివరి చిత్రం 'దొంగ సచ్చినోళ్లు'. తమిళంలో 2010లో 'పెణ్ సింగం' అనే చిత్రంలో చివరగా నటించినప్పటికీ అది విడుదల కాలేదు. కానీ అంతకుముందే నటించిన 'ది ఫిల్మ్ స్టార్' అనే మలయాళ చిత్రం మాత్రం 2011లో విడుదలైంది.

అప్పటికే సినిమాలకు గుడ్‌బై చెప్పిన రంభ కెనడాలో నివసించే శ్రీలంక తమిళియన్ ఇంద్రన్ అనే పారిశ్రామికవేత్తను పెళ్ళి చేసుకొని ముగ్గురు పిల్లలకు తల్లి అయ్యింది. ఆ తర్వాత మధ్యలో తమిళ, తెలుగు టీవీ షోలలో కనిపించి సందడి చేసింది. తరుచూ ఇన్‌స్టాలో పోస్టులు పెడుతూ అభిమానులతో టచ్‌లోనే ఉంటోంది రంభ. తాజాగా ఈ ఏడాది ఓ తమిళ షో లో హోస్ట్‌గా చేస్తోంది.

# చిరస్థాయిగా




తెలుగు సినీ చరిత్రలో ఎప్పటికీ నిలిచిపోయే ప్రేమకథా చిత్రాలలో ' ప్రేమాభిషేకం ' ఒకటి. దివంగత లెజెండరీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిన ఈ సినిమా, టాలీవుడ్ లో విషాదాంత ప్రేమకథలకు కొత్త నిర్వచనాన్ని ఇచ్చింది.. నూతన ఒరవడిని సృష్టించింది. దశాబ్దాలు గడిచినా తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంది. నేటికి ఈ సినిమా వచ్చి సరిగ్గా 45 ఏళ్లు పూర్తయింది.

'ప్రేమాభిషేకం' సినిమాలో నాగేశ్వరరావు, జయసుధ, శ్రీదేవి ప్రధాన పాత్రలు పోషించారు. దర్శకరత్న దాసరి నారాయణరావు ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై అక్కినేని నాగార్జున, వెంకట్ నిర్మించారు. 1981 ఫిబ్రవరి 18న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా.. బాక్సాఫీస్ వద్ద సృష్టించిన ప్రభంజనం అంతా ఇంతా కాదు. ఈ సినిమా విడుదలై నలభై ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ సంస్థ ఓ స్పెషల్ వీడియోని సోషల్ మీడియాలో పంచుకుంది.'ప్రేమాభిషేకం' 45 అద్భుతమైన సంవత్స రాలను సెలబ్రేట్ చేసుకుంటోంది. ఈ చారిత్రా త్మక బ్లాక్ బస్టర్ సృష్టించిన రికార్డులు, ఎమోషన్స్, ఇంపాక్ట్ నేటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయి. లక్షలాది హృదయాలలో లెజెండరీ ఏఎన్నార్ గారి లెగసీ చిరస్థాయిగా నిలిచి ఉంటుంది" అని అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మాణ సంస్థ పేర్కొంది. "ప్రేమతో మొదలైన ప్రయాణం.. తన బాధను దాచుకొని ఆమె ఆనందం కోసం బ్రతికిన మనసు.. ప్రేమకు అర్థం చెప్పిన కథ.. త్యాగానికి రూపం చూపిన మనసు.. 45 సంవత్సరాల 'ప్రేమాభిషేకం' ఎప్పటికీ ఎవరు గ్రీన్ క్లాసిక్" అని తెలిపారు. 'ప్రేమాభిషేకం' సినిమాలో ప్రధాన పాత్రధారుల నటన గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. నటసమ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు తన నటనతో ఈ చిత్రానికి ప్రాణం పోశారు.

ప్రాణాంతకమైన వ్యాధి సోకిన బాధితుడిగా ఆయన చూపించిన హావభావాలు, క్లైమాక్స్ సన్నివేశంలో ఆయన అభినయం అద్వితీయం. దివంగత నటి శ్రీదేవి తన అందం,అభినయంతో దేవి పాత్రలో ఒదిగిపోయారు. జయసుధ తన పరిణతి చెందిన నటనతో ఆకట్టుకున్నారు. శ్రీదేవి, జయసుధ మధ్య వచ్చే సన్నివేశాలు హైలైట్ గా నిలిచాయి. మోహన్ బాబు, మురళీ మోహన్, గుమ్మడి, ప్రభాకర్ రెడ్డి, పద్మభూషణ్ తదితరులు ఎవరి పాత్రల్లో వారు అద్భుతమైన నటన కనబరిచారు.

# ఎమోషనల్



టాలీవుడ్‌లో బహుముఖ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన మంచు లక్ష్మి నటిగా, హోస్ట్‌గా, నిర్మాతగా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ సంపాదించుకున్నారు. ప్రముఖ నటుడు మోహన్ బాబు కుమార్తెగా సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఆమె, విభిన్న పాత్రలను ఎంచుకుంటూ నటిగా తనదైన ముద్ర వేశారు. 'అనగనగా ఓ ధీరుడు'లో ప్రతినాయకురాలిగా మెప్పించి నంది, సైమా అవార్డులు అందుకున్నారు. 'చందమామ కథలు', 'గుండెల్లో గోదారి' వంటి చిత్రాలతో సహాయ నటి విభాగంలో ప్రశంసలు దక్కించుకున్నారు. మరోవైపు లక్ష్మీప్రసన్న పిక్చర్స్ బ్యానర్‌పై నిర్మాతగా కూడా సినిమాలు నిర్మించి అదృష్టాన్ని పరీక్షించుకున్నారు

అయితే నిర్మాతగా ఆమె ప్రయాణం ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోయింది. 'దొంగాట', 'ఊ కొడతారా ఉలిక్కి పడతారా', 'దక్ష' వంటి చిత్రాలను నిర్మించినప్పటికీ, అవి బాక్సాఫీస్ వద్ద పెద్దగా రాణించలేదు. ముఖ్యంగా 'దక్ష' సినిమా విడుదలలో ఆలస్యం, సినిమా డిజాస్టర్ కావడం ఆమెను ఆర్థికంగా దెబ్బతీసినట్టు తెలుస్తోంది. దీంతో ఇక నిర్మాతగా కెరీర్ ముగించాలని నిర్ణయించుకున్నారు. తాజాగా ఒక ప్రమోషనల్ ఈవెంట్‌లో మంచు లక్ష్మి మాట్లాడుతూ.. నిర్మాతగా తన అధ్యాయం ముగిసిందని స్పష్టం చేశారు. ఐదేళ్ల క్రితం తాను నిర్మించిన ఒక సినిమా వల్ల వచ్చిన నష్టాలను ఇప్పటికీ భరించాల్సి వస్తోందని ఆమె తెలిపారు. ఆ సినిమా కారణంగా వచ్చిన అప్పులను ఇప్పటికీ చెల్లిస్తూనే ఉన్నానని చెప్పడం సినీ వర్గాల్లో చర్చనీయాంశమైంది. నిర్మాతగా తన కెరీర్ ముగించి ఇకపై తాను పూర్తిగా నటనపైనే దృష్టి సారించనున్నట్లు ఆమె తెలిపారు.ఇక నుంచి మళ్లీ సినిమాలు నిర్మించే ఆలోచన లేదని ఆమె తేల్చిచెప్పారు. ప్రస్తుతం ఎవరైనా తన వద్దకు కథతో వస్తే, ముందుగా నిర్మాత ఎవరో అడుగుతున్నానని అన్నారు. సరైన నిర్మాత ఉన్నప్పుడే సినిమా చేసేందుకు ముందుకొస్తానని తెలిపారు. ఒక సినిమా వైఫల్యం వ్యక్తిగత ఆర్థిక పరిస్థితిని ఎంతగా ప్రభావితం చేస్తుందో తన అనుభవం ద్వారా అర్థమైందని ఆమె వ్యాఖ్యానించారు. ప్రస్తుతం మంచు లక్ష్మి ఇతర భాషా చిత్రాలతో పాటు వెబ్ సిరీస్‌లలో నటిస్తూ బిజీగా ఉన్నారు. ఆమె కీలక పాత్ర పోషించిన ఒక తమిళ చిత్రం త్వరలో తెలుగులో విడుదలకు సిద్ధమవుతోంది. నటిగా వచ్చిన ఆదాయంతో నిర్మాతగా చేసిన అప్పులను కొంతమేర తీర్చుకునే ప్రయత్నం చేస్తున్నట్లు కూడా ఆమె వెల్లడించారు.

# న్యూ జర్నీ



జాతీయ అవార్డు గ్రహీత నిత్యా మీనన్ నిర్మాతగా కొత్త అడుగు వేశారు. 'కేయూరి ప్రొడక్షన్స్' పేరుతో స్వంత నిర్మాణ సంస్థను ప్రారంభిస్తున్నట్లు ఆమె ప్రకటించారు. బలమైన కథలు, లోతైన భావోద్వేగాలు, సమాజంపై ప్రభావం చూపే సినిమాలకే ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు. 'అలా మొదలైంది'తో తెలుగులో గుర్తింపు పొందిన ఆమె, నటిగా కొనసాగుతూనే నిర్మాతగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నిర్ణయం సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. సౌత్ ఇండస్ట్రీలో సహజ నటనకు ప్రతీకగా నిలిచిన నిత్యా మీనన్ తన సినీ ప్రయాణంలో మరో కీలక అడుగు వేశారు. 2011లో 'అలా మొదలైంది' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ఆమె మొదటి చిత్రంతోనే ప్రేక్షకుల మనసులు గెలుచుకున్నారు. ఆ తర్వాత ఇష్క్, గుండెజారి గల్లంతయ్యిందే, మళ్లీ మళ్లీ ఇది రాని రోజు... వంటి ప్రేమకథా చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించారు.

నటిగా మెప్పించిన నిత్యా మీనన్ ఇప్పుడు నిర్మాతగా కొత్త అవతారం ఎత్తుతున్నారు. 'కేయూరి ప్రొడక్షన్స్' పేరుతో తన సొంత నిర్మాణ సంస్థను ప్రారంభిస్తున్నట్లు సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన వీడియోలో తన నిర్మాణ సంస్థ లక్ష్యాలను స్పష్టంగా వివరించారు. సినిమా అనేది కేవలం వినోదం కోసం మాత్రమే కాదని, ప్రేక్షకుల మనసులను లోతుగా తాకే శక్తి ఉన్న మాధ్యమమని పేర్కొన్నారు. కేవలం వాణిజ్య పరమైన లాభాల కోసం కాకుండా, బలమైన కథకు ప్రాధాన్యముండే చిత్రాలు, లోతైన భావోద్వేగాలను మలిచే పాత్రలు, సమాజంపై సానుకూల ప్రభావం చూపే కథాంశాలకే తన బ్యానర్ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. నటిగా తన ప్రయాణం ప్రారంభించిన తొలి రోజునుంచే తన లక్ష్యం ఇదేనని, ఇప్పుడు నిర్మాతగా కూడా అదే దృక్పథంతో ముందుకు సాగుతానని చెప్పారు.

'కేయూరి' అనే పేరుకు సంబంధించిన భావనను కూడా ఆమె వీడియోలో వివరించారు. భూమి లోతుల్లో పుట్టి, రాతితో చెక్కబడి, కాంతిని ప్రేమించే రూపం లేనిదే 'కేయూరి' అనే ఆలోచనతో ఈ సంస్థను ప్రారంభిస్తున్నానని పేర్కొన్నారు. క్రియేటివిటీ ద్వారా ప్రేక్షకుల్లో ఒక మార్పు తీసుకురావాలన్నదే తన ఆశయమని వెల్లడించారు. ఈ సందర్భంగా 'అలా మొదలైంది' సినిమా 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని కూడా ఆమె గుర్తు చేసుకున్నారు. అప్పట్లో చిన్న ప్రేమకథగా ప్రారంభమైన ఆ సినిమా తన జీవితాన్ని పూర్తిగా మార్చేసిందని నిత్యామీనన్ తెలిపారు. దర్శకురాలు నందిని రెడ్డి చెప్పిన కొన్ని మాటలు అప్పట్లో వింతగా అనిపించినా, తర్వాత అవే నిజమయ్యాయని గుర్తుచేశారు. ప్రస్తుతం తనకున్న సినిమా కమిట్‌మెంట్‌లను పూర్తి చేసిన తర్వాత కీయూరి ప్రొడక్షన్స్ కింద ప్రాజెక్టులను ప్రకటించే యోచనలో ఉన్నారు.

# బర్త్ డే పోస్టర్..



ప్రతిభావంతురాలైన నటి అనుపమా పరమేశ్వరన్ ప్రస్తుతం తెలుగులో 'క్రేజీ కళ్యాణం' మూవీలో నటిస్తోంది. బుధవారం ఆమె పుట్టిన రోజును పురస్కరించుకుని మేకర్స్ బర్త్ డే విషెస్ తెలియచేస్తూ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.

సీనియర్ నటుడు నరేశ్ వీకే, అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, 'రాజ్ వెడ్స్ రాంబాయి' ఫేమ్ అఖిల్ ఉడ్డెమారి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న సినిమా 'క్రేజీ కళ్యాణం'. ఈ చిత్రాన్ని యారో సినిమాస్ బ్యానర్ పై బూసమ్ జగన్ మోహన్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఆయనకు నిర్మాతగా ఇది రెండో సినిమా. 'క్రేజీ కళ్యాణం'కు బద్రప్ప గాజుల దర్శకత్వం వహిస్తున్నారు. ఫిబ్రవరి 18 బ్యూటిఫుల్, టాలెంటెడ్ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ బర్త్ డే సందర్భంగా ఆమెకు పుట్టినరోజుశు భాకాంక్షలు చెబుతూ 'క్రేజీ కల్యాణం' మేకర్స్ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు.

'క్రేజీ కళ్యాణం' మూవీ పోస్టర్ లో పెళ్లి కూతురి దుస్తుల్లో సంతోషంగా డ్యాన్స్ చేస్తున్న అనుపమా పరమేశ్వరన్ స్టిల్ ఆకట్టుకుంటోంది. ఆమె ఈ చిత్రంలో కీర్తి అనే క్యారెక్టర్‌లో ప్రేక్షకులను అలరించనుంది. 'పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో కంప్లీట్ ఎంటర్ టైన్ మెంట్‌తో సాగే చిత్రమిదని, తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో ఈ సినిమా చిత్రీకరణ జరిపామని మేకర్స్ తెలిపారు. సురేష్ బొబ్బిలి ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు.

# ఖరీదైన గిఫ్ట్

రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో పెద్ది సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్, జగపతి బాబు, బాలీవుడ్ నటుడు దివ్యేందు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆస్కార్ విన్నర్ ఎ.ఆర్.రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ఎదుటకు రానుంది.

కాగా ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదల చేసిన గ్లింప్స్, చికిరి పాట ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ దక్కించుకోవడమే గాక సినిమాపై ప్రేక్షకుల్లో క్యురియాసిటీని అమితంగా పెంచేశాయి.

త్వరలో ఈ చిత్రం నుంచి మరో పాటను కూడా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అయితే ఈ నెల 15న దర్శకుడు బుచ్చిబాబు పుట్టిన రోజు జరిగింది. ఈ సందర్భంగా అనేకమంది సినీ సెలబ్రిటీలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ క్రమంలో కన్నడ స్టార్ శివ రాజ్ కుమార్ బుచ్చిబాబుకు ఖరీదైన జీసీ వాచ్‌ను బహుకరించారు. ఇందుకు సంబంధించిన ఫోటోను బుచ్చిబాబు తన సోషల్ మీడియా అకౌంట్ ద్వారా పంచుకుంటూ థ్యాంక్యూ సో మచ్ ఫర్ ది లవ్‌లీ గిఫ్ట్ అంటూ శివ రాజ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపాడు. కాగా ఈ గడియారం ఖరీదు ఆన్‌లైన్‌లో సుమారు లక్ష రూపాయల వరకు ఉంది. ప్రస్తుతం ఈ పోస్టు సామాజిక మాద్యమాల్లో వైరల్ అవుతోంది.ఈ పోస్టు చూసిన ఫ్యాన్స్ అంతా 'అదిరిందయ్యా బుచ్చిబాబు.. సినిమా విడుదలకు ముందే మంచి గిఫ్ట్ పట్టావ్.. ఇక సినిమా రిలీజ్ అయ్యాక చిరంజీవి గారు అనీల్ రావిపూడికి కారు బహుమతిగా ఇచ్చినట్టుగానే రామ్ చరణ్ నుంచి లగ్జరీ కారు గిఫ్ట్ గ్యారంటీగా పడతావ్' అంటూ చమత్కరిస్తు పోస్టులు పెడుతున్నారు.



# గ్లోబల్ స్టార్



టాలీవుడ్ నుంచి బాలీవుడ్‌కు వెళ్లిన ప్రియమణి... పలు వెబ్ సిరీస్ లలో కూడా నటిస్తూ బిజీగా ఉంటోంది. ఇప్పుడు హాలీవుడ్ మూవీలో నటించేందుకు సిద్ధమవుతోంది. ఇండో–అమెరికన్ చిత్రంలో ప్రియమణి ప్రధాన పాత్రకు ఎంపికయింది. బాలీవుడ్ నటుడు మోహిత్ రైనాతో కలిసి ఆమె ఈ అంతర్జాతీయ చిత్రంలో నటించబోతోంది.

హర్ష్ మహదేశ్వర్ దర్శకత్వం వహించనున్న ఈ సినిమాను అమెరికాకు చెందిన రెడ్ బైసన్ ప్రొడక్షన్స్, ముంబైలోని అజూర్ ఎంటర్టైన్మెంట్ సంయుక్తంగా నిర్మించనున్నాయి. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా నిర్మాణ సంస్థలు అధికారికంగా ప్రకటించాయి. భారతీయ, అమెరికా సంస్కృతుల కలయికతో, ఒక వలస కుటుంబం ఎదుర్కొనే భావోద్వేగపూరిత ప్రయాణమే ఈ సినిమా కథాంశం. హాలీవుడ్ సూపర్ హిట్ సినిమాలకు పనిచేసిన అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు ఈ ప్రాజెక్ట్ కోసం పనిచేస్తుండటం గమనార్హం. ఈ సినిమా షూటింగ్ ఏప్రిల్ లో ప్రారంభం కానుంది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.